


నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కరీంనగర్
సోమవారం | డిసెంబర్ 04, 2023 | www.navatelangana.com

హస్తం జోరు కారు బేజారు



8 స్థానాల్లో కాంగ్రెస్ విజయకేతనం.. ఐదు స్థానాలకే పరిమితమైన బీఆర్ఎస్

- అవినీతి, అహంభావంతోనే పలువురు బీఆర్ఎస్ 'సిట్టింగ్'ల ఓటమి
- ఉమ్మడి జిల్లాలో ఎక్కడా ఖాతా తెరవరని కమలం పార్టీ
- ఇద్దరు ఉద్దండులు.. ఈటల, జీవన్‌రెడ్డి ఓటమిపాలు
- హుజూరాబాద్‌లో కౌశిక్‌రెడ్డికి 'జైత్రయాత్ర'..
- 'ఒకరికి ఒకసారే'నంటూ చొప్పదండి ఓటర్ల సంప్రదాయ తీర్పు
- కరీంనగర్‌లో అతి కష్టంమీద గెలుపును అందుకున్న గంగుల కమలాకర్
- జగిత్యాల, కోరుట్ల, మానకొండూర్‌లో ముగ్గురు డాక్టర్ల విజయకేతనం
- సిరిసిల్లలో తక్కువ మెజార్టీతోనే కేటీఆర్ విజయం
- మరోసారి 'సానుభూతి'కే పట్టం కట్టిన రామగుండం ప్రజలు
- హుస్నాబాద్‌కు మారి విజయాన్ని అందుకున్న పొన్నం ప్రభాకర్

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 13అసెంబ్లీ నియోజకవర్గాల్లో స్థానాల్లో ఎనిమిది కాంగ్రెస్ పార్టీయే గెలిచింది. మిగిలిన ఐదు స్థానాల్లో స్వల్పఓట్ల మెజార్టీతో బీఆర్ఎస్ గెలుచుకుంది. అవినీతి, అహంభావం, కేడర్‌ను పట్టించుకోకవడం, నియంతలా వ్యవహరించడం వంటి కారణాలతో సహా జనంలో వ్యతిరేకతను మూటగట్టుకున్న బీఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేలలో సింహభాగం ఓటమి చవిచూశారు. మరోవైపు బీజేపీ ఎక్కడా ఖాతా తెరవకపోగా ఆ పార్టీలో ఉద్దండులుగా ఉన్న ఇద్దరు ఎంపీలు సంజయ్, అర్వింద్ సహా కీలక నేత ఈటల రాజేందర్ సైతం ఓటమిపాలయ్యారు. మానకొండూర్ రసమయి స్వయంకృత అపరాదాలే తన ఓటమికి చేర్చగా.. అక్కడే రెండుసార్లు ఓడిపోయిన కవ్వంపల్లిని ప్రజలు ఆదరించారు. వేములవాడ, చొప్పదండి, పెద్దపల్లి, ధర్మపురి, రామగుండం స్థానాల్లో వరుస ఓటములతో బరిలోకి దిగిన కాంగ్రెస్ అభ్యర్థులు ఈసారి గెలుపుతీరాలకు చేరుకున్నారు. కరీంనగర్‌లో సాగిన టఫ్ ఫైట్ మధ్య స్వల్ప ఓట్ల తేడాతోనే గంగుల విజయం సాధించగా.. సిరిసిల్లలో కేటీఆర్‌కు మెజార్టీ తగ్గింది.

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి


కరీంనగర్‌లో టఫ్ ఫైట్‌లో 'గంగుల' విన్

కరీంనగర్ నియోజకవర్గం ఎన్నికల ఫలితాలు చివరివరకు ఉత్కంఠను రేపాయి. ఎన్నికల ఫలితాల లెక్కింపులో మొదటి రౌండ్ నుంచి బీఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్, బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ పోటాపోటీగా ఓట్లు సాధించుకుంటూ వచ్చారు. అధికారపార్టీలో మంత్రి స్థాయి ఒకరు, ఎంపీస్థాయిలో మరొకరుగా ఉన్న గంగుల, బండి మధ్య ప్రతి రౌండ్‌లోనూ కేవలం 500, వెయ్యి ఓట్ల తేడాతోనే మధ్యమధ్యలో ఇద్దరికీ లీడింగ్ కొనసాగింది. చివరకు గంగుల కమలాకర్ 3,163 ఓట్ల స్వల్ప మెజార్టీతోనే విజయం అందుకున్నారు. చివరివరకూ గట్టి పోటీనిచ్చిన సంజయ్‌కు ఓటమి తప్పలేదు. ఇక్కడ కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన పురుమళ్ల శ్రీనివాస్ కూడా 40,057 ఓట్లు సాధించి గెలుపోటములను తీవ్రంగా ప్రభావితం చేయడం ఒకెత్తయితే.. పార్టీలో అంతర్గతంగా స్థానిక సంస్థల నేతలు ప్రత్యర్థి పార్టీలకు అనుకూలంగా వ్యవహరించడమూ గంగుల మెజార్టీని దెబ్బతీసింది. మరోవైపు కరీంనగర్ అభివృద్ధి కండ్ల ఎదుటే కనిపిస్తున్నా.. ఆయనపై గ్రానైట్ మాఫియా ముద్ర తొలిగిపోలేదని చెప్పవచ్చు. ఇటీవల ఐటీ, సీబీఐ దాడులూ ఆయన ఇమేజ్‌ను డ్యామేజ్ చేశాయి. ఏదేమైనా గత ఎన్నికల్లో 14వేల ఓట్ల మెజార్టీతో గెలిచిన గంగుల కమలాకర్ ఈసారి కేవలం 3169ఓట్లతోనే గెలుపును అందుకోవడమే ఇందుకు అద్దంపడుతోంది.

బీజేపీ కీలక నేతలు ఓటమిపాలు

రాష్ట్ర రాజకీయాల్లో బీజేపీ నుంచి కీలక నేతలుగా ఉన్న ఇద్దరు ఎంపీలు, ఒక సిట్టింగ్ ఎమ్మెల్యే ఓటమిపాలయ్యారు. ప్రధానంగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా పని చేసిన బండి సంజయ్ చివరి వరకూ ప్రత్యర్థి గంగుల కమలాకర్‌కు టఫ్ ఫైట్ ఇచ్చినా ఓటమి తప్పలేదు. మరోవైపు నిజామాబాద్‌ను వదిలి తన పార్లమెంట్ పరిధిలోని పక్క జిల్లా జగిత్యాలకు చెందిన కోరుట్ల సెగ్మెంట్ నుంచి పోటీ చేసిన ధర్మపురి రెండోస్థానంలో నిలిచారు. ప్రత్యర్థి బీఆర్ఎస్ క్యాండిడేట్ డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌పై 10305 ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారు. ఇంకోవైపు బీఆర్ఎస్‌లో సుదీర్ఘంగా ఎమ్మెల్యేగా పని చేసి బీజేపీలో చేరిన ఈటల రాజేందర్ ఆ పార్టీ స్టార్ క్యాంపెయిన్‌గానూ ఎదిగారు. తన సొంత నియోజకవర్గం హుజూరాబాద్ సహా ఏకంగా కేసీఆర్ పోటీ చేసిన గజ్వేల్‌లోనూ పోటీ చేసి ఓటమిపాలయ్యారు. బీజేపీలో కీలక నేతలుగా ఉన్న వీరి ఓటమి పరిస్థితులను ఒకసారి పరిశీలిద్దాం...

రెంటికి చెడ్డా రేవడిలా 'ఈటల' ఓటమి



రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకుని కీలక నేతగా ఎదిగిన ఈటల రాజేందర్ రెండు చోట్లా పోటీ చేసి రెంటికి చెడ్డా రేవడిలా ఓటమి చవిచూశారు. సొంత నియోజకవరం హుజూరాబాద్ సహా కేసీఆర్ పోటీ చేసిన గజ్వేల్ నుంచి కూడా బరిలోకి దిగి రెండుచోట్లా ఓడిపోయారు. బీజేపీలో తన బ్రాండ్ ఇమేజ్ పెంచుకునే దిశగా వ్యవహరించిన ఈటల తొలుత 2002లో బీఆర్ఎస్‌లో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. 2004 నుంచి 2009 వరకు కమలాపూర్ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా పని చేశారు. నియోజకవర్గాల పునర్విభజన తరువాత 2009 నుంచి 2021 వరకు హుజూరాబాద్ ఎమ్మెల్యేగా పని చేశారు. మధ్యలో 2010లో బీఆర్ఎస్ నుంచి ఒకసారి.. తరువాత ఆ పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయడంతో వచ్చిన 2021 ఉప ఎన్నికల్లోనూ బీజేపీ తరుపున గెలిచారు. ప్రస్తుత ఎన్నికల్లోనూ బీజేపీ నుంచి హుజూరాబాద్ బరిలో నిలిచిన ఆయన సమీప బీఆర్ఎస్ అభ్యర్థి పాడికౌశిక్‌రెడ్డి మీద 16873 ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారు. అయితే అత్యంత బలమైన ప్రత్యర్థి కేసీఆర్‌పై పోటీ చేయడం ఒక సవాల్ కాగా ఆయన స్టార్ క్యాంపెనర్‌గా కూడా రాష్ట్రం అంతటా కలియతిరిగారు. దీంతో తన సొంత నియోజకర్గంపై దృష్టిసారించలేకపోయారు. మరోవైపు ఈటలను ఎలాగైనా ఓడించాలన్న లక్ష్యంతో ఉన్న బీఆర్ఎస్ రెండు చోట్లా వ్యూహ్యాత్మక ఎత్తులు వేసి సఫలం అయిందని చెప్పవచ్చు.

నోటిదురుసుకు అర్వింద్‌ను ఆదరించని ఓటర్లు



బీజేపీ నిజామాబాద్ ఎంపీగా ఉన్న ధర్మపురి అర్వింద్ ఈసారి అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో జగిత్యాల జిల్లా కోరుట్ల నియోజకవర్గం నుంచి పోటీకి దిగారు. అ సెగ్మెంట్ తన పార్లమెంట్ పరిధిలోని కావడంతో గెలుపు సునాసయం అని ఆపార్టీ శ్రేణులు భావించాయి. అయితే అర్వింద్ నోటి దురుసు, ప్రత్యర్థులపై ఇష్టారీతిన నోరుపారేసుకోవడం, పార్టీ శ్రేణులతోనూ సరైన సఖ్యతగా ఉండకపోవడం, ప్రధానంగా స్థానికేతరుడు కావడంతో కోరుట్ల ఓటర్లు ఆయన్ను తిరస్కరించారు. ఎంపీగా బీజేపీలో కీలక నేతగా ఉన్న అర్వింద్ కోరుట్ల బరిలో ప్రత్యర్థి బీఆర్ఎస్ క్యాండిడేట్ డాక్టర్ సంజయ్‌పై 10305 ఓట్ల తేడాతో ఓడిపోయారు. మరోవైపు గెలిచిన అభ్యర్థి డాక్టర్‌గా వైద్యసేవలందించడం, అందరితో స్నేహపూరితంగా ఉండటం, తన తండ్రి వారసత్వం కలిసి రావడం ప్రధాన కారణాలుగా నిలిచాయి.

నవతెలంగాణ

సిరిసిల్లలో కేటీఆర్ మెజార్టీ మైనస్...



సిరిసిల్ల నియోజవకర్గం నుంచి ఇప్పటికే నాలుగుసార్లు పోటీ (2009, 2010 ఉప ఎన్నిక, 2014, 2018) చేసి ప్రస్తుతం ఐదోసారి బరిలో దిగిన కేటీఆర్ మళ్లీ విజయం సాధించారు. అయితే తొలిసారి పోటీ చేసిన 2009 ఎన్నికల్లో ప్రత్యర్థి కేకే మహేందర్‌రెడ్డి కేవలం 171 ఓట్ల స్వల్ప మెజార్టీతోనే నెగ్గిన ఆయన తరువాత వచ్చిన ప్రతి ఎన్నికల్లోనూ మెజార్టీని పెంచుకుంటూ సునాసయంగా గెలిచారు. తొలి పోరులో స్వల్ప తేడాతో నెగ్గినా 2010లో 68వేలు, 2014లో 53,004, 2018లో 89,009 ఆధిక్యత సాధించారు. అయితే ఈసారి ఆ మెజార్టీ తీవ్రస్థాయిలోనే పడిపోయిందని చెప్పవచ్చు. ఎమ్మెల్యేగా ఉన్న కేటీఆర్ పలు శాఖలకు మంత్రిగా ఉన్నా నియోజకవర్గానికి ఎక్కువగా రాకపోవడం, కార్యకర్తలకు అందుబాటులో లేకపోవడం కొన్ని ప్రాంతాల్లో హామీలు నెరవేర్చకపోవడం లాంటి అంశాలు కేటీఆర్‌కు ప్రతికూలంగా మారాయని చెప్పవచ్చు. దీనికితోడు ప్రభుత్వంపై యువతలో ఉన్న వ్యతిరేకత కూడా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓట్లు మారినట్టు సర్వేలు చెబుతున్నాయి. కేటీఆర్, కేకే మహేందర్‌రెడ్డికి మధ్య హోరాహోరీగా పోరే నెలకొన్నా.. చివరకు నియోజకవర్గ ప్రజలు కేటీఆర్‌కే పట్టం కట్టారు.


నియోజకవర్గం	గెలుపొందిన అభ్యర్థి	(పార్టీ)	వచ్చిన ఓట్లు	ఓడిన అభ్యర్థి	(పార్టీ)	వచ్చినఓట్లు	మెజారిటీ
కరీంనగర్	గంగుల కమలాకర్	బీఆర్ఎస్	92174	బండిసంజయ్	బీజేపీ	89005	3169
మానకొండూర్	కే.సత్యనారాయణ	కాంగ్రెస్	96773	రసమయిబాలకిషన్	బీఆర్ఎస్	64408	32365
చొప్పదండి	మేడిపల్లి సత్యం	కాంగ్రెస్	90395	సుంకెరవిశంకర్	బీఆర్ఎస్	52956	37439
హుజూరాబాద్	పాడికౌశిక్‌రెడ్డి	బీఆర్ఎస్	80333	ఈటెల రాజేందర్	బీజేపీ	63460	16873
సిరిసిల్ల	కేటీఆర్	బీఆర్ఎస్	89244	కేకే మహేందర్‌రెడ్డి	కాంగ్రెస్	59557	29687
వేములవాడ	ఆదిశ్రీనివాస్	కాంగ్రెస్	71451	లక్ష్మినర్సింహరావు	బీఆర్ఎస్	56870	14581
జగిత్యాల	డాక్టర్.సంజయ్	బీఆర్ఎస్	70243	టీ.జీవన్‌రెడ్డి	కాంగ్రెస్	54421	15822
కోరుట్ల	డాక్టర్ కే.సంజయ్	బీఆర్ఎస్	72115	ధర్మపురి అర్వింద్	బీజేపీ	61810	10305
ధర్మపురి	అడ్లూరిలక్ష్మణ్‌కుమార్	కాంగ్రెస్	91393	కొప్పుల ఈశ్వర్	బీఆర్ఎస్	69354	22039
పెద్దపల్లి	విజయరమణరావు	కాంగ్రెస్	118888	దాసరి మనోహర్	బీఆర్ఎస్	63780	55108
రామగుండం	మక్కాన్‌సింగ్‌ఠాకూర్	కాంగ్రెస్	92227	కోరుకంటి చందర్	బీఆర్ఎస్	35433	56794
మంథని	దుద్దిళ్ల శ్రీధర్‌బాబు	కాంగ్రెస్	103822	పుట్టమధు	బీఆర్ఎస్	72442	31380
హుస్నాబాద్	పొన్నంప్రభాకర్	కాంగ్రెస్	100955	ఒడితెల సతీష్‌బాబు	బీఆర్ఎస్	81611	19344

అగ్నిపరీక్షలో 'రసమయి' ఫెయిల్
కేడర్‌తో పొరపొచ్చాలు..
దుసురుతనంతోనే ఓటమిపాలు



బీఆర్ఎస్ హవాలో మానకొండూర్ ఎమ్మెల్యేగా గెలిచిన రసమయి బాలకిషన్‌ను ఈసారిఎన్నికల్లో తన స్వయంకృత అపరాదాలే తన ఓటమికి కారణాలయ్యాయి. ప్రధానంగా పార్టీలో కీలక కేడర్, నాయకులతో వచ్చిన పొరపొచ్చాలకుతోడూ వాటిని సరిదిద్దుకోకపోగా.. చివరి వరకూ సమన్వయం చేసుకోలేకపోయారు. పైగా రసమయి మాటల దుసురుతనం, నాయకులను లెక్కచేయని తనానికి తోడు అనూహ్యంగా పెరిగిన ఆస్తులు, పలు అవినీతి ఆరోపణలు ఆయన్ను ప్రజల్లో కలంకితున్ని చేశాయని తెలుస్తోంది. ఏకంగా ఏ మండలంలోనూ కనీసం ఆధిక్యత సాధించకుండా భారీ ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారు. బెజ్జంకి, ఇల్లంతకుంట, గన్నేరువరం వంటి మండలాల్లో కీలకంగా ఉన్న పార్టీ నేతలను దూరం పెట్టి, తన అనుకున్న వారిని దగ్గరికి తీయడమే తన ఓటమికి ఆజ్యం పోసినట్టయింది. సరిగ్గా ఎన్నికల సమయానికి పార్టీలో కీలక నేతలు కాంగ్రెస్‌లోకి వలసపోవడం, పార్టీలో ఉన్నా.. రసమయికి వ్యతిరేకంగా క్యాంపెయిన్ చేయడం వంటి ప్రతికూల అంశాలు ఓటమికి ప్రధానభూమిక పోషించాయి. సహజంగానే అధికారపార్టీపై వ్యతిరేక వచ్చినా.. మానకొండూర్‌లో మాత్రం రసమయి చేసుకున్న స్వయంకృతఅపరాదాలే కాంగ్రెస్ అభ్యర్థి కవ్వంపల్లికి భారీ మెజార్టీని కట్టబెట్టాయనే చర్చ నియోజకవర్గంలో సాగుతోంది.

వేములవాడకెళ్లినా మారని 'చలిమెడ' ఫలితం



చలిమెడ లక్ష్మి నర్సింహారావు.. కరీంనగర్‌లో అతిపెద్ద ప్రయివేటు వైద్య కళాశాల, ఆస్పత్రి యజమాని. వైద్యసేవల పరంగా కొన్ని సామాజిక సేవాకార్యక్రమాల వరకే పరిమితమైన ఆయన తొలినుంచి జనం సమస్యలపై నిలబడ్డ సందర్భాలు లేవనే చెప్పవచ్చు. తొలుత కాంగ్రెస్ నుంచి కరీంనగర్ అభ్యర్థిగా రెండుసార్లు పోటీ చేసినా జనం ఆదరించలేదు. ఈ క్రమంలో వేములవాడ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న చెన్నమనేని రమేష్‌బాబుపై పౌరసత్వం కేసు వివాదంలో ఉండటంతో అదే సామాజికవర్గానికి చెందిన చలిమెడ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రోద్భలంతో ఈసారి ఎన్నికల్లో పోటీ చేసేందుకు వేములవాడకు మకాం మార్చారు. అయితే ఆయన అదే నియోజకవర్గంలోని కోనరావుపేట మండలానికి చెందిన వ్యక్తియే అయినా.. మొదట్నుంచీ కరీంనగర్‌లోనే నివాసముంటున్నారు. దీంతో ప్రజల్లో స్థానికేతరుడనే ముద్ర వేసుకున్నాడు. దీనికితోడు నాలుగుసార్లు గెలిపించుకున్న రమేష్‌బాబు జర్మనీలో సెటిల్ అయి చుట్టచూపుగా వచ్చాడే తప్ప ఏనాడూ ఇక్కడిప్రజలకు అందుబాటులో ఉండలేదు. ఇప్పుడు చలిమెడను ఆదరించినా మళ్లీ కరీంనగర్‌కు వెళ్లాల్సిన పరిస్థితియే వస్తుందన్న భావన జనంలోకి వెళ్లింది. దానికితోడు అక్కడే ఐదు ఎన్నికల్లో సుదీర్ఘంగా గెలుపుకోసం పోరాడుతున్న ఆదిశ్రీనివాస్‌పై సానుభూతి కూడా రెట్టింపు అయింది. దీంతో చలిమెడ పార్టీ మారి కరీంనగర్ నుంచి వేములవాడకు పయనమైనా విజయం మాత్రం దక్కలేదు.

మంథనిలో ఎదురే లేని 'దుద్దిళ్ల'



మంథని నియోజకవర్గంలో 1983 నుంచి 'దుద్దిళ్ల' ఫ్యామిలీ నుంచే తండ్రీ కొడుకులు ఎమ్మెల్యేలుగా ఎక్కువకాలం పని చేశారు. 1983, 1985, 1989 ఎన్నికల్లో వరుసగా శ్రీధర్‌బాబు తండ్రి శ్రీపాదరావు గెలిచారు. రాష్ట్రంలో టీడీపీ హవా సాగిన రోజుల్లో 1994 ఎన్నికల్లో మాత్రం టీడీపీ నుంచి పోటీ చేసిన చందుపట్ల రామ్‌రెడ్డి గెలిచారు. 1999లో శ్రీపాదరావు మరణానంతరం ఆయన వారసుడిగా రంగంలోకి దిగిన శ్రీధర్‌బాబు 1999, 2004, 2009 ఎన్నికల్లో వరుసగా విజయం సాధిస్తూ వచ్చారు.

2014లో బీఆర్ఎస్ హవాలో ఓటమిపాలైనా మళ్లీ 2018 ఎన్నికల్లో తిరిగి ఎమ్మెల్యేగా గెలుపొందరు. ప్రస్తుతం జరిగిన ఎన్నికల్లోనూ 31380 ఓట్ల మెజార్టీతో అవలీలగా విజయం సాధించారు. కాంగ్రెస్‌లో సుదీర్ఘ రాజకీయ అనుభవం, ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికవడం వంటి పరిణామాల్లో అధికారంలోకి వచ్చిన ఆ పార్టీలో మంత్రి హోదా వచ్చే అవకాశం ఉన్నట్టు ఆ పార్టీ శ్రేణులు చర్చించుకుంటున్నాయి.

'ఒకరికి ఒకసారే'నంటూ చొప్పదండి ఓటర్ల సంప్రదాయ తీర్పు



చొప్పదండి ఓటర్లు ప్రతి ఎన్నికల్లోనూ ఒకసారి ఎన్నుకున్న వారికి మళ్లీ అవాశం ఇవ్వని సంప్రదాయాన్ని ఈ సారి ఎన్నికల్లోనూ ప్రదర్శించారు. అందులోనూ గతంలో రెండుసార్లు పోటీ చేసి ఓటమిపాలైన కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం ఏనాడూ నియోజకవర్గాన్ని వదిలిపెట్టలేదు. ఈ సెగ్మెంట్‌లో జనానికి ఏ సమస్య వచ్చినా ముందుండి పోరాడారు. ప్రధానంగా బోయిన్‌పల్లి, రామడుగు, గంగాధర మండలాల్లో ముంపు గ్రామాల బాధితుల పక్షాన ప్రతి సందర్భంలోనూ ప్రభుత్వాన్ని నిలదీశారు. ఆ జనంతో కలిసి ధర్నాలు, ఆందోళనలూ నిర్వహించారు. ధాన్యం కొనుగోలు, మండలాల వారీగా ప్రజల మౌలిక వసతులపైనా ప్రశ్నించారు. పైగా స్థానిక ఎమ్మెల్యేతో పొసగని నేతలంతా మేడిపల్లి వెంట నడిచారు. ఈ ఎన్నికల్లో 37439 ఓట్ల మెజార్టీతో ఒక్కడిప్రజలు గెలుపును అందించారు.

'పాడి'ని గెలిపించిన ఎమోషనల్ స్టేట్‌మెంట్



హుజూరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోనిలిచిన పాడికౌశిక్‌రెడ్డి వరుసగా రెండుసార్లు కాంగ్రెస్ నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యాడు. తరువాత బీఆర్ఎస్‌లో చేరి ఎమ్మెల్సీగా బాధ్యతలు చేపట్టిన ఆయన ఈసారి ఎన్నికల్లో అదే పార్టీ నుంచి బరిలోకి దిగారు. ఈసారి ఎలాగైనా ఎమ్మెల్యేగా గెలవాలని క్షేత్రస్థాయిలో ఆయన, తన సతీమణి ఊరురూ తిరిగారు. ప్రచారం చివరి రోజు 'ప్రజలరా నన్ను గెలిపిస్తే జైత్రయాత్ర ఉంటుంది. లేకపోతే తన కుటుంబం శవయాత్రే మిగులుతుంది' అంటూ చేసిన వ్యాఖ్యలు, కుటుంబసభ్యులతో కలిసి ఓ వీడియో చేసి ఓటర్లను ప్రాధేయపడ్డ వ్యాఖ్యలు కొంత జనాల్లో అప్పటికే ఉన్న సానుభూతికితోడయ్యాయని చెప్పవచ్చు. మరోవైపు ఈ నియోజకవర్గంలో త్రిముఖపోరే సాగిన చివరకు 16870ఓట్ల తేడాతో విజయం అందుకున్నారు.

జగిత్యాలలో మళ్లీ డాక్టర్ జయకేతనం...
సీనియర్ నాయకుడు జీవన్‌రెడ్డికి మళ్లీ తప్పని ఓటమి



జగిత్యాల ప్రజలు మళ్లీ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్‌కే పట్టం కట్టారు. బీఆర్ఎస్‌లో గ్రూపులు, అంతర్గత కుమ్ములాటలు ఉన్నా.. ఆయన గెలుపును ఆపలేకపోయాయి. ప్రధానంగా బీఆర్ఎస్ నుంచి స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్‌గా పని చేసిన భోగశ్రావణి పార్టీ వీడి బీజేపీలో చేరడం, ఆ పార్టీ నుంచి ఈ ఎన్నికల్లో ప్రత్యర్థిగా నిలవడం వంటి పరిణామాల్లో డాక్టర్ సంజయ్‌కి ప్రభావం చూపే ప్రతికూలాంశంగా కనిపించింది. ఇదే సమయంలో సీనియర్ నేతగా బరిలో ఉన్న జీవన్‌రెడ్డి, రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తున్న తరుణంలో ఆయన గెలుపు ఖాయమనే సంకేతాలు వెలువడ్డాయి. కానీ అక్కడి ప్రజలు జీవన్‌రెడ్డిని రెండోస్థానంలో నిలిపారు. జీవన్‌రెడ్డి రాజకీయప్రస్థానాన్ని పరిశీలిస్తే 1983 నుంచి వరుసగా 1989, 1996(ఉప ఎన్నిక), 1999, 2004, 2014 ఎన్నికల్లో ఆరుసార్లు జగిత్యాల ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2018లో ఓటమిచవి చూసిన ఆయన తరువాత వచ్చిన పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిచారు. ఈసారి మళ్లీ బరిలో నిలిచిన ఆయన వయసుమీదపడ్డా.. యువకునిలా ప్రచారంలో దూసుకెళ్లారు. తీరా 15822 ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారు.

కోరుట్లలో సిట్టింగ్ ఎమ్మెల్యే తనయుడి విజయం



కోరుట్ల నియోజకవర్గంలో 2009 నుంచి వరుసగా2010(ఉప ఎన్నిక), 2014, 2018 ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుస్తూ వచ్చిన కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఈ సారి ఎన్నికల్లో తాను రెస్ట్ తీసుకుని తన తనయుడు డాక్టర్ సంజయ్‌ని బరిలో దింపారు. ప్రముఖ వైద్యనిపుణునిగా సేవలందిస్తున్న డాక్టర్ సంజయ్ ప్రజల్లో సౌమ్యుడిగా పేరొందాడు. పార్టీ శ్రేణులనూ కలుపుకుపోయే తత్వమూ ఉన్నవాడిగా పేరుఉంది. ఈ క్రమంలో గెలుపు కోసం కాచుకుని ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి నర్సింగరావు బలమైన ప్రత్యర్థిగా ఉండగా.. అదే బరిలోకి బీజేపీ కీలక నేత నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌కూడా దిగారు. దీంతో గెలుపు కష్టమేనన్న సంకేతాలు తొలుత వెలువడ్డా.. తన తండ్రి రాజకీయచతురత, తన మార్క్ పాలిటిక్స్‌తో కేడర్‌ను కాపాడుకుంటూ ప్రజల్లో విస్తృత ప్రచారానికి దిగారు. చివరికి కోరుట్ల సెగ్మెంట్ ప్రజలు 10305 ఓట్ల మెజార్టీతో విజయం కట్టబెట్టారు.

ఓటమెరుగని 'కొప్పుల'కు తప్పని పరాభవం



2004 నుంచి వరుసగా 2008, 2009, 2010, 2014, 2018 ఎన్నికల్లో ఓటమెరుగని నేతగా ఎదిగిన కొప్పుల ఈశ్వర్‌కు ఈ ఎనికల్లో పరాభవం తప్పలేదు. ఇన్నేండ్ల తన రాజకీయ ప్రస్థానంలో చివరిసారి మంత్రిగా పని చేశారు. అయితే గత 2018 ఎన్నికల్లోనే ఓటమి అంచులవరకూ వెళ్లి విజయాన్ని అందుకున్నారు. అప్పుడు ప్రత్యర్థిగా ఉన్న కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌పై కేవలం 441 ఓట్ల మెజార్టీతోనే గెలుపొందారు. అయితే 2009 నుంచీ ఈశ్వర్‌పై గెలుపు కోసం పోరాడుతున్న లక్ష్మణ్‌కుమార్‌ను ఈసారి అక్కడి ప్రజలు 22039ఓట్ల మెజార్టీని అందించి ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారు. మొత్తంగా ఇన్నేండ్లుగా 'అధ్యక్షా..!' అని అసెంబ్లీలో పిలిచే భాగ్యాన్ని పొందారు.

నవతెలంగాణ

3

రాజన్న సిరిసిల్ల

సోమవారం | నవంబర్ 04, 2023 | www.navatelangana.com

సిరిసిల్ల జిల్లాలో భిన్న తీర్పు..

- కేటీఆర్‌కు మెజారిటీ 24845..
- ఆది శ్రీనివాస్ మెజారిటీ 14288
- గట్టి పోటీ ఇచ్చిన ప్రత్యర్థులు

నవతెలంగాణ - సిరిసిల్ల :

జిల్లా శాసనసభ ఎన్నికల ఫలితాల్లో రెండు నియోజకవర్గాల్లోనూ ప్రజల తీర్పులో భిన్నాభిప్రాయాలు కనిపించాయి. ఆదివారం తంగళ్ళపల్లి మండలం బద్దెనపల్లి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల వసతి గృహంలో జరిగిన ఓట్ల లెక్కింపు ఉదయం 8గంటలకు ప్రారంభమైంది. మొదటి పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కించారు. ఈవీఎంల లెక్కింపు ప్రారంభ మైనప్పటి నుంచి సిరిసిల్ల వేములవాడ నియోజక వర్గాల్లో భిన్నాభి ప్రాయాలు కనిపించాయి. సిరిసిల్ల నియోజకవర్గంలోని బీఆర్ఎస్ అభ్యర్థి కెటి రామారావు తన ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డిపై 21రౌండ్లలో 19రౌండ్లు ఆధిక్యతలో ఉంటూ వచ్చారు. 18వ రౌండ్ 21వ రౌండ్‌లో మాత్రం కేకే మహేందర్ రెడ్డి ఆధిక్యతలో ఉన్నారు. కేటీఆర్‌కు 83761ఓట్లు రాగా కేకే మహేందర్‌రెడ్డికి 58,916కోట్లు వచ్చాయి. దీంతో 24845ఓట్ల మెజారిటీతో కేటీఆర్ విజయం సాధించారు. అలాగే వేములవాడ నియోజకవర్గంలోని కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్‌కు 70,836కోట్లు రాగా బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు 56,848ఓట్లు వచ్చాయి. దీంతో ఆది శ్రీనివాస్ 14828ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.



సిరిసిల్ల శాసనసభ్యుడిగా గెలుపొందిన కే టి రామారావు



శాసనసభ ఎన్నికల గెలుపు పత్రం అందుకుంటున్న ఆది శ్రీనివాస్

జిల్లా ఓటర్లు భిన్నంగా తీర్పు

రెండు నియోజకవర్గాల్లో ప్రత్యర్థులకు కనీసం తమ పరిధిలోకి రాకుండా కేటీ రామారావు ఆది శ్రీనివాస్‌లు ప్రతి రౌండ్‌లోని ఓట్ల మెజారిటీని పెంచుతూ వచ్చారు. ఒకప్పుడు కామ్రేడ్‌లకు కంచు కోటగా ఉన్న నేరెళ్ల నియోజకవర్గంలో మొదటిసారి 2004లో గులాబీ జెండా పాగా వేసింది. అప్పటినుంచి గులాబీ బీఆర్ఎస్ తన స్థానాన్ని పదిలపరుచుకుంటూ వచ్చింది. 2009నుంచి 2023వరకు సిరిసిల్ల నియోజకవర్గాల్లోని ఓటర్లు అభ్యర్థులకు ఏకపక్ష విజయాన్ని అందిస్తున్నారు. జిల్లాలో సిరిసిల్ల నియోజ కవర్గంలో బీఆర్ఎస్ గెలుపొందగా వేముల వాడ నియోజ కవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపొందింది. ఓట్ల లెక్కింపులో రెండు నియోజక వర్గాల్లోనూ మొదటి రౌండు నుంచి కేటీ రామారావు, ఆది శ్రీనివాస్‌లు ప్రత్యర్థులపై ఆధిపత్యం కొనసాగుతూ వచ్చారు. సిరిసిల్ల నియోజకవర్గంలోని సమస్యలను ఒక్కొక్కటిగా అర్థం చేసుకుంటూ వాటిని పరిష్కరించడంలో కేటీఆర్ సఫలీకృతులయ్యారు. ఈసారి ఎన్నికల్లో ఇటు తన నియోజకవర్గంలో గెలుపు కోసం కృషి చేస్తూనే రాష్ట్రవ్యాప్తంగా 70నియోజకవర్గాలు ఆయన పర్యటించారు. నియోజకవర్గంలోని స్థానిక ప్రజాప్రతినిధులు ముఖ్య కార్యకర్తలకు బాధ్యతలను అప్పగించారు. రాష్ట్రంలోని ఇతర నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థుల గెలుపులోనూ కేటీఆర్ తనదైన ముద్రవేశారు. ప్రత్యర్థులకు పోటీగా బహిరంగ సభలు, రోడ్డు షోలు నిర్వహించారు. సంక్షేమ పథకాల అమలు, నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని ఓటర్ దృష్టికి తీసుకు వెళ్లేలా నియోజకవర్గ పార్టీ శ్రేణులతో కలిసి ఒక ప్రాణాళికతో ముందుకు వెళ్లారు. వేములవాడ నియోజకవర్గంలోని గత శాసనసభ్యుడు రమేష్ బాబుకు టికెట్ ఇవ్వకుండా చల్మెడ లక్ష్మీనరసింహారావుకు బీఆర్ఎస్ టికెట్ ఇవ్వగా ఇప్పటికే నాలుగు సార్లు కాంగ్రెస్ నుంచి పోటీ చేసిన ఆది శ్రీనివాస్ ఈసారి గెలుపొందారు.

జిల్లాలో అభ్యర్థులకు పోస్టల్ బ్యాలెట్‌లు

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని సిరిసిల్ల వేములవాడ నియోజకవర్గాల్లో పోటీ చేసిన అభ్యర్థుల పోస్టల్ బ్యాలెట్ ఓట్లు కాంగ్రెస్‌కే అనుకూలంగా ఉన్నాయి. వేములవాడ పోస్టల్ బ్యాలెట్‌లో కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్‌కు 615ఓట్లు రాగా బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావుకు 332ఓట్లు వచ్చాయి. సిరిసిల్లలో పోస్టల్ బ్యాలెట్ ఓట్లు కాంగ్రెస్ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డికి 641ఓట్లు రాగా బీఆర్ఎస్ అభ్యర్థి కెటి రామారావుకు 483ఓట్లు వచ్చాయి.

నైతికంగా కేటీఆర్‌పై విజయం సాధించాను

కాంగ్రెస్ నేత కేకే మహేందర్ రెడ్డి



నవతెలంగాణ - సిరిసిల్ల : శాసనసభ ఎన్నికలలో కేటీఆర్‌పై నైతికంగా నేనే విజయం సాధించానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం ఆదివారం ఆయన మాట్లాడుతూ కేటీఆర్ నియోజకవర్గంలో డబ్బులు పంచను మందు పంచను అని చెప్పి 50 రోజుల నుంచి నియోజకవర్గంలో మద్యం ఏరులై పారించాడని డబ్బు విచ్చలవిడిగా ఖర్చు చేశాడని ఆయన పేర్కొన్నారు. సిరిసిల్లలో ఎన్నికల ఫలితాల అనంతరం కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. తాను నైతికంగా కేటీఆర్‌పై విజయం సాధించానని అన్నారు. కేటీఆర్ మందు పంచా, డబ్బులు పంచా అన్నారని, గత నెల రోజుల నుంచి నియోజకవర్గంలో మద్యం ఎరులై పారిందని ఓటర్లను ప్రలోభాలకు పెట్టడని అన్నారు. ప్రజలు ఇష్టం ఉండి కాంగ్రెస్ పార్టీలోకి వస్తే వారికి ముడుపుల ఆశ చూపుతూ తన పార్టీలో చేర్చుకున్న ఘనత కేటీఆర్‌కే దక్కిందని ఆయన్నారు. సిరిసిల్లలో భూ మాఫియా ఇసుక మాఫియా విచ్చలవిడిగా పెరిగిపోయిందని, వారి భరతం పడతామని ఆయన అన్నారు. గెలిచినా ఓడినా ఎప్పుడైనా నేను సిరిసిల్ల నియోజకవర్గ ప్రజల వెంటే ఉన్నానని ఇప్పుడు కూడా నియోజకవర్గ ప్రజల వెంటే ఉంటానని మహేందర్ రెడ్డి అన్నారు.

రెండు రౌండ్లు మినహా.. అంతా బీఆర్ఎస్ ఆధిక్యమే

నవతెలంగాణ - సిరిసిల్ల :

సిరిసిల్ల శాసనసభ స్థానానికి ఆదివారం జరిగిన ఓట్ల లెక్కింపులో 18వ రౌండ్ 21వ రౌండ్ మినహా మిగతా అన్ని రౌండ్లలో టిఆర్ఎస్ ఆదిక్యతను కొనసాగించింది ఓట్ల లెక్కింపులో భాగంగా మొదట పోస్టల్ బ్యాలెట్ లను లెక్కించినప్పుడు కాంగ్రెస్ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డికి 641 ఓట్లు వచ్చాయి ఆ తర్వాత రౌండ్ల వారిగా ఈవీఎంలతో ఓట్ల లెక్కింపు ప్రారంభించగా 18వ రౌండ్ లో 550 ఓట్లు 21వ రౌండ్ లో 217 ఓట్ల మెజారిటీ కాంగ్రెస్ అభ్యర్థి కేకే మహేందర్ రెడ్డి కి వచ్చాయి మిగతా రౌండ్ లన్నీ టిఆర్ఎస్ అభ్యర్థి కే టి రామారావుకు వచ్చాయి కేకే మహేందర్ రెడ్డి కంటే కేటీఆర్ కు 24845 ఓట్ల మెజార్టీ లభించింది.

రౌండ్ల వారీగా ఓట్ల వివరాలు ఇలా ఉన్నాయి..

రౌండ్	కాంగ్రెస్	బీఆర్ఎస్	మెజార్టీ	పార్టీ
1	3002	3206	204	బీఆర్ఎస్
2	2190	3547	1561	బీఆర్ఎస్
3	2386	3446	1060	బీఆర్ఎస్
4	2898	4026	1128	బీఆర్ఎస్
5	2525	4105	1580	బీఆర్ఎస్
6	2666	4861	2195	బీఆర్ఎస్
7	3020	3457	437	బీఆర్ఎస్
8	2877	5382	2505	బీఆర్ఎస్
9	2061	4765	2704	బీఆర్ఎస్
10	2081	6216	4135	బీఆర్ఎస్
11	2308	6076	3768	బీఆర్ఎస్
12	2303	6326	4023	బీఆర్ఎస్
13	2665	3353	688	బీఆర్ఎస్
14	3281	4455	1174	బీఆర్ఎస్
15	3588	4315	727	బీఆర్ఎస్
16	2944	3558	614	బీఆర్ఎస్
17	3500	4522	1022	బీఆర్ఎస్
18	4124	3574	550	కాంగ్రెస్
19	3385	4072	687	బీఆర్ఎస్
20	3393	3964	571	బీఆర్ఎస్
21	1517	1300	217	కాంగ్రెస్
మొత్తం	58916	88761	24845	బీఆర్ఎస్

మానకొండూర్‌లో కాంగ్రెస్ విజయం

నవతెలంగాణ - ఇల్లంతకుంట :



మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా కవ్వంపెల్లి సత్యనారాయణ 31724ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. సమీప బిఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలికిషన్ పై విజయాన్ని సాధించారు. కవ్వంపెల్లికి 95904 ఓట్లు రాగా, బీఆర్ఎస్ అభ్యర్థి రసమయికి 64161, బిజెపి అభ్యర్థి మోహన్‌కు 14674ఓట్లు వచ్చాయి. కవ్వంపెల్లి గెలుపుతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం పెరిగింది.

ఆది గెలుపుతో కార్యకర్తల సంబరాలు

నవతెలంగాణ - రుద్రంగి:



వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస్ గెలుపొందిన సందర్భంగా ఆయన సొంత గ్రామమైన రుద్రంగిలో కార్యకర్తలు, నాయకులు, ప్రజలు సంబరాలు జరుపుకున్నారు.అంబేద్కర్ విగ్రహం నుండి ఇందిరా చౌక్,అలాగే గ్రామ వీధులలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన ఆది శ్రీనివాస్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చల్మేడా లక్ష్మినరసింహ రావుపై 14581 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

నవతెలంగాణ - చందుర్తి :

కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ గెలుపుతో మండలంలోని అన్ని గ్రామాల్లో ఆదివారం సాయంత్రం బానిసంచ పేల్చి సంబరాలు జరుపుకొని కాంగ్రెస్ కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. చెలిమెడ లక్ష్మి నర్సింహా రావు పై పది హేను వేల ఓట్ల మెజారిటీ సాధించి విజయం సాధించగా ఆయా గ్రామాల్లో సంబరాలు జరుపుకున్నారు.

ఆదికి కలిసొచ్చిన సానుభూతి సెంటిమెంట్

- సిట్టింగ్ ఎమ్మెల్యే కాదని చెల్మెడకు టికెట్ ఇవ్వడమే బీఆర్ఎస్ ఓటమికి కారణం
- తుల ఉమాకు కలిసిరాని 2023ఎన్నిక..
- ఉమా కాంగ్రెస్‌లో చేరి ఉంటే మెజారిటీ పెరిగేది

నవతెలంగాణ - వేములవాడ :



ఆది శ్రీనివాస్ ఎమ్మెల్యే కావాలని చిరకాల కళ 2023 ఎన్నికల్లో నెరవేరింది. నాలుగు సార్లు ఓడిపోయిన.. మీ ఊరి బిడ్డను.. కష్టసుఖాల్లో మీ బిడ్డగా ఉన్న.. ఒక సారీ అవకాశం ఇకపోతే రాజకీయ భవిష్యత్తు ఉండదని నియోజకవర్గ ప్రజల్లోకి నాయకులు, కార్యకర్తలు చాలా బలంగా తీసుకపోయారు. నియోజకవర్గ ప్రజలు సైతం అయ్యో ఆది శ్రీనివాసు నాలుగు సార్లు ఓడిపోయారు, ఒకసారి అవకాశం ఇద్దామని ఆది శ్రీనివాస్‌పై జాలి చూపించడంతో ప్రత్యర్థులు బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులపై సుమారుగా 14581 మెజారిటీతో నియోజకవర్గ ప్రజలు గెలిపించారు. శ్రీనివాస్‌కు మొత్తం 71,451 ఓట్లు పడ్డాయి, బీఆర్ఎస్ అభ్యర్థి చెలిమెడ లక్ష్మీనరసింహారావుకు 56,870 ఓట్లుపోల్ అయ్యాయి. బీజేపీ అభ్యర్థి చెన్నమనేని వికాస్‌కు 29,710ఓట్లు పోల్ అయ్యాయి. బీజేపీ బీఆర్ఎస్, అభ్యర్థులపై కాంగ్రెస్ అభ్యర్థి శ్రీనివాస్ 14,581లతో గెలుపొందారు.

సిట్టింగ్ ఎమ్మెల్యే కాదని చెల్మెడకు ఇవ్వడమే ఆదికి కలిసి వచ్చిందా..!?

2009 నుండి వరుస విజయాలతో నాలుగు సార్లు ఆది శ్రీనివాస్‌పై భారీ విజయం సాధించిన చెన్నమనేని రమేష్ బాబుకు ఈసారి 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ అధిష్టానం టికెట్ కేటాయించకపోవడం కేటీఆర్ రమేష్ బాబు ఇద్దరి మధ్య ఏవో మనస్పర్ధలు ఉండడంతో చెల్మెడ వైద్య కళాశాల యజమాని అయిన చెల్మెడ లక్ష్మీనరసింహారావుకు కేటీఆర్ ప్రోత్బలంతో 2021లో కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లో చేరిన లక్ష్మీ నరసింహరావుకు కెసిఆర్ టికెట్ కేటాయించారు. కెసిఆర్ కేటీఆర్ కు గెలిచే సీట్లు వదులుకోవడం మంచిది కాదని ఎంత సర్ది చెప్పినా కేటీఆర్ వినకుండా చెలిమెడకు టికెట్ ఇప్పించారు. రమేష్ బాబు పౌరసత్వ వివాదం అని షాక్ చూపి రమేష్ బాబును పక్కకు జరిపారు. రమేష్ బాబు అధిష్టానంపై అలగడంతో క్యాబినెట్ హెూదా గల నామినేటెడ్ పదవి ఇచ్చి శాంతింపచేశారు. ఎన్నికల ప్రచారంలో సిట్టింగ్ ఎమ్మెల్యే ఎక్కడ కూడా లక్ష్మీనరసింహరావును గెలిపించి అసెంబ్లీకి పంపాలని నియోజకవర్గ ప్రజలను కోరలేదు. మూడోసారి సీఎం కేసీఆర్‌ను గెలిపించుకొని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో, పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలంటే కెసిఆర్‌ను గెలిపించుకోవాలని మాత్రమే కోరారు. రమేష్ బాబు అనుచర వర్గం మొత్తం కాంగ్రెస్, బిజెపిలో చేరిపోయారు. ఉన్న కొంతమంది నాయకులు చెలిమెడ నోటి దురుసుతనం, నాయకుల, కార్యకర్తలు మధ్య హెచ్చుతగ్గులు చూపడంతో బీఆర్ఎస్‌ను వీడి ఇతర పార్టీలో చేరారు. కొంతమంది సర్పంచులు, కౌన్సిలర్లు, నాయకులు ఆయన వెంట ఉంటూ ఎన్నికల్లో డబ్బులు ఖర్చు చేయకుండా దగ్గరే ఉంచుకున్నారు. చెలిమెడ సతీమణి నేరుగా కొన్ని వార్డులలో ఓటింగ్ ఎలా జరుగుతుందో పరిశీలించారు. కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు ఎక్కడ కూడా ఓటర్లకు డబ్బులు పంచలేదని తెలపడంతో గంప గుత్తగా కాంగ్రెస్, బీజేపీకి ఓట్లు వేస్తున్నట్లుగా ఓటర్లు చెలిమెడ సతీమణికి చెప్పినట్లుగా బీఆర్ఎస్‌లో జోరుగానే చర్చ జరిగింది. కౌన్సిలర్లపై ప్రజాప్రతినిధులపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లుగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుకున్నారు.

చలిమెడకు సహకరించని మాజీ ఎమ్మెల్యే రమేష్ బాబు, స్థానిక సర్పంచులు, కౌన్సిలర్లు నాయకులు బీఆర్ఎస్ కు ఓటమికి కారణమని నియోజకవర్గంలో మాట్లాడుకుంటున్నారు. సిరిసిల్ల ఉమ్మడి నియోజకవర్గంగా ఉన్నప్పుడు సిహెచ్ రాజేశ్వరరావు ఆరుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందారు, వేములవాడ నియోజకవర్గంగా ఏర్పడ్డాక రమేష్ బాబు నాలుగుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. వేములవాడ, సిరిసిల్ల చిన్నమనేని కుటుంబానికి కంచుకోటగా ఉండేది. చాలా దశాబ్దాల తర్వాత ఒక బీసీ నాయకుడు జెండా ఎగరేయడం నియోజకవర్గం ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

తుల ఉమకు కలసిరాని ఎన్నిక..

ఉమ్మడి కరీంనగర్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ తుల ఉమాకు పార్టీలో సరైన ప్రాధాన్యత ఇవ్వకపోవడంతో బీఆర్ఎస్ ప్రభుత్వంపై, కేసీఆర్‌పై ఆగ్రహంతో బిజెపిలో చేరితే బిజెపి అధిష్టానం టికెట్ కేటాయించినట్లే కేటాయించి చివరి నిమిషంలో ఆమెను కాదని సిహెచ్ విద్యాసాగర్ రావు తనయుడు వికాస్‌రావుకు టికెట్టు కేటాయించింది. ఆగ్రహంతో ఆమె బిజెపికి రాజీనామా చేశారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ లో చేర్చుకోవడానికి తీవ్ర మంతనాలు జరిపిన కాంగ్రెస్లో చేరకుండా మళ్లీ బీఆర్ఎస్ గూటికే చేరింది. కాంగ్రెస్లో చేర్చుకోవడానికి కేంద్ర నాయకత్వం, ఆది శ్రీనివాస్ తీవ్ర ప్రయత్నం చేసినా స్పందించక బీఆర్ఎస్ లో చేరారు. కాగా తుల ఉమాపై నియోజకవర్గ ప్రజలు సోషల్ మీడియాలో గడిల గోడలు బద్దలు కొడతాం.. చాలు దొర సెలవు దొర అన్న నినాదాలు ఏమయ్యాయి అక్క అంటూ సోషల్ మీడియాలో నిలదీశారు.. అదే కాంగ్రెస్ లేదా ఇండిపెండెంట్గా పోటీ చేసి ఉంటే ఉమకు నియోజకవర్గంలో బీజేపీ చేసిన మోసానికి సానుభూతి పెరిగేది గట్టి పోటీ ఇచ్చేవారని ప్రజల చర్చించుకుంటున్నారు.

కోరుట్లలో సంజయ్‌కే పట్టం

- 72115వేల మెజార్టీ
- రెండో స్థానానికే అర్వింద్ పరిమితం

నవతెలంగాణ-మల్లాపూర్

కోరుట్ల నియోజకవర్గంలో డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ భారీ మెజార్టీతో గెలుపొందారు. బీజేపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్‌పై 10305 మెజార్టీతో గెలుపొందారు. డాక్టర్ సంజయ్‌కి 72115 మొదటి స్థానంలో, బిజెపి అభ్యర్థి ధర్మపురి అరవింద్ 61810 రెండో స్థానం, కాంగ్రెస్ అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు 39647 మూడో స్థానంలో నిలిచారు. డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ ధర్మపురి అరవింద్ పై 10305 మెజార్టీతో గెలుపొందారు.

జగిత్యాల జిల్లా కేంద్రంలోని వీఆర్‌కే ఇంజనీరింగ్ కళాశాలలో కోరుట్ల నియోజకవర్గ ఫలితాలను ఆదివారం లెక్కించారు. 14 కౌంటర్లు, 19 రౌండ్‌లలో ఓట్లను లెక్కించారు. మొదటి రౌండ్ నుంచి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అధిపత్యాన్ని చెలాయించారు. 11వ రౌండ్‌లో ధర్మపురి అరవింద్ 592 ఓట్లతో ఆధిక్యంలో కొనసాగారు. పోస్టల్ బ్యాలెట్ నియోజ కవర్గంలో 1636 ఓట్లు పోలవ్వగా బీఆర్ఎస్‌కి 360, బీజేపీకి 718, కాంగ్రెస్‌కు 324 ఓట్లు పోలయ్యాయి. గ్రామీణ ప్రాంతాలలో బీజేపీకి బీఆర్ఎస్‌కు పోటాపోటీ ఓట్లు పోలయ్యాయి. యువత బీజేపీ వైపు మొగ్గు చూపారు. మహిళలు, అభివృద్ధి పథకాలు లబ్ధి పొందే వారు బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసినట్టు తెలుస్తోంది. కోరుట్ల నియోజకవర్గంలో డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ గెలుపుతో ప్రజలు సంబరాలు చేసుకున్నారు.



కల్వకుంట్ల కుటుంబానికి ఎమ్మెల్యేగా నియోజకవర్గ ప్రజలు మరోసారి అధికారం కట్టబెట్టారు. కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు 2006 నుంచి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించారు. 2009 నుంచి 2023 వరకు నాలుగు సార్లు ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ నుంచి పొందారు. అయితే, నూతనంగా రాజకీయ అరంగేట్రం చేసిన ఎమ్మెల్యే తనయుడు కల్వకుంట్ల సంజయ్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా మొదటిసారి భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు.

.కోరుట్ల నియోజకవర్గంలో 75.62 శాతం పోలింగ్ జరిగింది. నియోజకవర్గంలో 240855 ఓటర్లు ఉన్నారు. దీనిలో మహిళలు 125824, పురుషులు 115027 ఉన్నారు. ఈనెల 30న జరిగిన ఎన్నికలలో 182140 ఓట్లు పోలవ్వగా, మహిళలు 101 785, పురుషులు 80353 ఓటింగ్‌లో పాల్గొన్నారు. నియోజకవర్గ మొత్తం 75. 62 శాతం పోలింగ్ శాతం నమోదయింది.

చరిత్ర తిరగరాసిన డాక్టర్ సంజయ్

త్రిముఖ పోటీలోను విజేత

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్ 15821 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. బీఆర్ఎస్‌కు 70243 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డికి 54421 ఓట్లు, బీజేపీ అభ్యర్థి శ్రావణికి 42138 ఓట్లు పోలైయ్యాయి. 15821 ఓట్లతో బీఆర్ఎస్ అభ్యర్థి సంజయ్ కుమార్ విజయం సాధించగా కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి 54421 ఓట్లతో రెండవ స్థానం. బీజేపీ అభ్యర్థి శ్రావణి 42138 ఓట్లు సాధించింది.

రెండవ సారి ఎమ్మెల్యేగా...



ధృవీకరణ పత్రం అందజేస్తున్న ఎన్నికల అధికారి

బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్ వరుసగా రెండవసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. జగిత్యాల నియోజకవర్గంలో త్రిముఖ పోటీ నువ్వా నేనా అన్నట్టుగా సాగింది. 12 రౌండ్ వరకు కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి మెజార్టీలో ఉండగా 13 రౌండ్ నుంచి 19 వరకు మెజార్టీ పెంచుకుంటూ వచ్చిన సంజయ్‌కుమార్ విజయం సాధించారు.

జగిత్యాల నియోజకవర్గంలో 2,31,468 మంది ఓటర్లుండగా, పురుషులు 1,11,720 మహిళలు 1,19,728 మంది, ఇతరులు 20 మంది ఓటర్లున్నారు. ఇందులో 75.42 శాతం ఓటర్లు ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. మొత్తం 1,74, 584 మంది ఓటు వేయగా ఇందులో పురుషులు 78,720, మహిళలు 95,651 మంది, ఇతరులు 13 మంది ఓటు వేశారు. పోలింగ్ ముగిసే సమయానికి 75.42 శాతం పోలింగ్ నమోదు అయింది.



సంబరాల్లో బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ నాయకుల సంబరాలు

నవతెలంగాణ-ఇబ్రహీంపట్నం

కోరుట్ల నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి కల్వకుంట్ల డాక్టర్ సంజయ్ 10305 ఓట్ల మేజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా గోధుర్ గ్రామంలో ఎంపీపీ జాజాల భీమేశ్వరి. సర్పంచ్ సోమ ప్రభాకర్ ఆధ్వర్యంలో కార్యకర్తలతో కలిసి భారీగా పటాకులు పేల్చుతూ సంబరాలు చేసుకున్నారు. అంతేకాకుండా గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు.

సారంగాపూర్:జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యేగా డాక్టర్ సంజయ్ కుమార్ గెలుపు సందర్భంగా సారంగాపూర్ మండల కేంద్రంలో ఆదివారం బీఆర్ఎస్ శ్రేణులు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. సారంగాపూర్ మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు టపాసులు పేల్చి మిఠాయిలు పంచి పంచారు. జగిత్యాల నియోజకవర్గంలో మొత్తం 15 మంది అభ్యర్థులు బరిలో నిలువగా ప్రధానంగా బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్‌ల మధ్య త్రిముఖ పోటీ నెలకొంది. ఈ ఎన్నికలో డాక్టర్ సంజయ్‌కుమార్ తన సమీప ప్రత్యర్థి ప్రస్తుత ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డిపై విజయం సాధించారు.

అడ్లూరి ఘన విజయం

- 21692 ఓట్ల మెజార్టీ
- డిపాజిట్ కోల్పోయిన బీజేపీ,
- సంబరాల్లో కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-వెల్గటూర్

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఘన విజయం సాధించారు. బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌పై 21692 ఓట్ల అత్యధిక మెజార్టీ సాధించారు. ధర్మపురి నియోజకవర్గంలో 2.26,880 ఓట్లు ఉండగా, 1,80, 451 ఓట్లు పోలైయ్యాయి. ఇందులో కాంగ్రెస్ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ 90691 ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌కు 68999 ఓట్లు, బీజేపీ అభ్యర్థి సొగల కుమార్ 7243 ఓట్లు పోలైయ్యాయి. అత్యధిక 21692 ఓట్లతో లక్ష్మణ్‌కుమార్ ఎమ్మెల్యేగా గెలుపొందగా, బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ రెండవ స్థానంలో నిలువుగా నిలిచారు. బీజేపీ అభ్యర్థి డిపాజిట్ కోల్పోయారు.



ధృవీకరణ పత్రం అందజేస్తున్న ఎన్నికల అధికారి

నాలుగోసారికి ధర్మపురి గడ్డ మీద కాంగ్రెస్ జెండా

కాంగ్రెస్ పార్టీ తరుపున మూడు పర్యాయలు ఓటమి చెందారు. 2018 ఎన్నికల్లో అడ్లూరి స్వాల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందగా నాలుగో సారికి రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ ప్రభుత్వ వ్యతిరేకతతో పాటు, మూడు పర్యాయలు ఓడిపోవడం సింపతీ కలిసి రాగా ఘన విజయం సాధించి ధర్మపురి గడ్డ పైన కాంగ్రెస్ జెండా నిలిపారు.

రాష్ట్ర స్థాయి క్రీడలకు పుడూరి విద్యార్థి

నవతెలంగాణ-కొడిమ్యాల

మండలంలోని పూడూరు ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి విద్యార్థి ఇరుమల్ల అరవింద్ ఎస్‌జీఎఫ్ అండర్ 17 బౌలింగ్ విభాగంలో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. గత నెలలో పెద్దపల్లి జిల్లాలో జరిగిన అండర్ 17 క్రికెట్ బాలుర విభాగంలో జగిత్యాల జిల్లా నుంచి పాల్గొని బౌలింగ్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ



కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యారని, ఈనెల 5న జోగులాంబ గద్వాల జిల్లాలో జరిగే రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొంటారని పీడీ లక్ష్మిరాం నాయక్ తెలిపారు..వీరిని పాఠశాల ప్రధానోపాధ్యా టి. శ్రీనివాసరాజు, గ్రామ సర్పంచ్ పెద్ది కవిత, రవి ఎంపీటీసీ అజయ్, పాఠశాల ఎస్ఎంసీ చైర్మెన్, ఉపాధ్యాయ బృందం అభినం దించారు.

మండల కేంద్రంలో కాంగ్రెస్ సంబరాలు



సంబరాల్లో కాంగ్రెస్ కార్యకర్తలు

నవతెలంగాణ-బుగ్గారం

బుగ్గారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అడ్లురి లక్ష్మణ్‌కుమార్ 21692 మెజారిటీతో విజయం సాధిం చారు. అభిమానులు, కార్యకర్తలు మండల కేంద్రంలో టపాసులు పేల్చి, విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు వేముల సుభాష్, మండల యూత్ అధ్యక్షుడు నగునూరి నర్సగౌడ్, యూత్ ప్రధాన కార్యదర్శి సిగిరి అంజిత్‌కుమార్, సీనియర్ నాయకులు మసర్తి రాజారెడ్డి, జంగ శ్రీనివాస్, తాడేపు లింగన్న, కొడిమ్యాల రాజన్నదసర్తి రాజేశం, పోసన్న, పెద్దినవేణి శంకర్,మసర్తి నర్సయ్య పాల్గొన్నారు.

కథలాపూర్‌లో కాంగ్రెస్ సంబరాలు



సంబరాల్లో కాంగ్రెస్ శ్రేణులు

కథలాపూర్:కథలాపూర్ మండలంలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. పటాకులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కాయితి నాగరాజు మాట్లాడుతూ.. ప్రజలు ఆరు గ్యారంటీలను నమ్మరని కాంగ్రెస్‌కు పట్టం కట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో వెలిచాల సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజీమ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు అంజయ్య, ఎన్ఎస్‌ఏ మండల అధ్యక్షుడు సంతోష్, జిల్లా నాయకులు గంగాధర్, వేగ్యారపు శ్రీహరి కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం:శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడంతో కాంగ్రెస్ శ్రేణులు గ్రామాల్లో సంబరాలు జరుపు కుంటున్నారు. ఆదివారం జరిగిన ఓట్ల లెక్కింపులో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు సాధించుకొని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకునే పనిలో నిమగ్నం కావడంతో గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న కాంగ్రెస్ శ్రేణులు పటాకులు కాల్చితూ స్వీట్లు పంపిణీ చేస్తూ సంబరాలు జరుపుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీని ముందుకు నడిపించిన టీపీసీసీ రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి చేయాలని ఆయా గ్రామాల కాంగ్రెస్ శ్రేణులు అధిష్టానాన్ని కోరుతున్నారు.

కౌంటింగ్ కేంద్రంలో సౌకర్యాలు కరవు

నవతెలంగాణ- జగిత్యాలటౌన్

జగిత్యాల జిల్లా కేంద్రంలోని వీఆర్‌కే ఇంజనీరింగ్ కళాశాలలో కనీస వసతులు లేవు. కౌంటింగ్ విరామ సమయంలో అధికారులు, మీడియా, ఇతరులకు భోజన ఏర్పాట్లు చేసిన జిల్లా అధికారులు సరైన సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారు. అరకొర భోజనంతో పాటు తాగేందుకు మంచినీరు కూడా ఉంచడంలో అధికారులు విఫలమయ్యారు. కౌంటింగ్ జరిగే ప్రాంతానికి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులను కూడా జిల్లా అధికారులు అను మతించలేకపోయారు. మీడియా ప్రతినిధులకు పాసుల జారీలో కూడా అధికారులు ఇసారాజ్యాంగ వ్యవహరించారు. కౌంటింగ్ ఫలితాలను ఎప్పటికప్పుడు మీడియా ప్రతినిధులకు అందించడంలో డీపీఆర్‌వో పూర్తిగా విపలమయ్యారు.



జిల్లా 'హస్త'గతం

- మూడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు
- పెద్దపల్లిలో విజయరమణారావు విజయం
- మంథనిలో మళ్లీ శ్రీధర్‌బాబే..
- మొదటిసారి గెలిచిన మక్కాన్‌సింగ్





నవతెలంగాణ -పెద్దపల్లి

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అనూహ్యమైన ఫలితాలు వెలువడ్డాయి. ఎన్నికల్లో ఎవరు వారిదే గెలుపు పై ధీమా ఉన్నప్పటికీ పెద్దపెల్లి జిల్లాలో మూడు స్థానాల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందారు. దీంతో పెద్దపెల్లి జిల్లా మొత్తం హస్తగతం అయింది. ఈసారి గెలిసి హ్యాట్రిక్ సాధిస్తానని ధీమా వ్యక్తం చేసిన దాసరి మనోహర్ రెడ్డి ఘోరంగా ఓడిపోయారు. మంథని ప్రజలు మళ్లీ శ్రీధర్‌బాబుకే పట్టం కట్టారు. రామగుండంలో గత ఎన్నికల్లో ఓడిపోయిన రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్‌ను గెలుపొందారు. పెద్దపల్లి జిల్లాలో మూడు స్థానాల్లో భారీ మేజార్టీతో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించడంతో కార్యకర్తలు సంబరాలు చేసుకుంటున్నారు.

మూడు నియోజకవర్గాలు కాంగ్రెస్ వశం

పెద్దపల్లి జిల్లాలో పెద్దపల్లి, రామగుండం, మంథని నియోజకవర్గం హస్తం గుర్తుదే పైచేయి అయింది. మూడు స్థానాల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థులే ఘనవిజయం సాధించారు. పెద్దపల్లి నియోజక వర్గంలో మూడోసారి ఎమ్మెల్యేకు పోటీ చేస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి 63,431 ఓట్లు రాగా, ఆయనపై రెండోసారి పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే విజయరమణారావుకు ఒక లక్ష 18 ఓట్లు వచ్చాయి. దీంతో 54 వేల ఓట్ల మెజార్టీతో విజయరమణారావు ఘన విజయం సాధించారు. మంథనిలో కూడా మూడుసార్లు ఎమ్మెల్యేకు పోటుచేసిన బీఆర్ఎస్ అభ్యర్థి పుట్టమధు ఈసారి కూడా 71,321 ఓట్లు వచ్చాయి. సిట్టింగ్ ఎమ్మె ల్యే కాంగ్రెస్ అభ్యర్థి శ్రీధర్‌బాబుకు 1,01,796 ఓట్లు వచ్చాయి. దీంతో 30, 475 ఓట్ల మెజార్టీతో శ్రీధర్ బాబు గెలు పొందారు. రామగుం డంలో బీఆర్ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ 35,433 ఓట్లు వచ్చాయి. ఆయ నపై పోటీ చేసిన కాంగ్రెస్ రాజ్ ఠాకూర్ మక్కాన్‌సింగ్‌కు 92, 227 వేల ఓట్లు వచ్చాయి. 56 794 ఓట్ల భారీ మెజార్టీతో మొదటి సారిగా రాజ్ ఠాగూర్ మక్కాన్‌సింగ్ ఎమ్మెల్యేగా గెలుపొందారు.

అవినీతి అరోపణలతోనే బీఆర్ఎస్ అభ్యర్థుల ఓటమి.. ?

రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండుసార్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వంలో పని చేసిన ఎమ్మెల్యేలలో ప్రధానంగా అవినీతి, అహంకారం వల్లనే ఓటమి చెందారని అభిప్రాయాలు వ్యక్తమవు తున్నాయి.దాసరి మనోహర్ రెడ్డి రెండుసార్లు ఎమ్మెల్యేగా పనిచేయడంతో నియోజకవ ర్గంలోని చేపట్టిన కొన్ని అభివృద్ధి పనుల్లో అవినీతి అక్రమాలు పెద్ద ఎత్తున చోటుచేసుకున్నాయి. దీంతోపాటు ప్రధానంగా మట్టి తవ్వకాలు, ఇటుక బట్టీల నిర్వహణ, మానేరు వాగుపై ఇసుక అక్రమ తరలింపు వంటి వాటిలో ఎమ్మెల్యే ప్రమేయం పరోక్షంగా ఉండడంతో ఎమ్మెల్యేపై తీవ్రమైన వ్యతిరేకత వచ్చింది. రామగుండంలోని సిట్టింగ్ ఎమ్మెల్యే కోరు కంటి చం దర్ తన నియోజ కవర్గంలో ఎటు వంటి అభివృద్ధి పని చేయకపోవడంతో పాటు ఆర్ఎఫ్‌సీఎల్ తెలంగాణ విద్యుత్ థర్మల్ ప్లాంట్ వంటి పెద్ద పెద్ద పరిశ్రమల్లో నిరుద్యోగుల వద్ద డబ్బులు వసూలు చేసి అక్రమంగా పనులు కల్పించాలని, మోసం చేయడం వంటి తీవ్రమైన అవినీతి ఆరోపణలు వచ్చాయి.గత ఎన్నికల్లో ఓడిపోయిన పుట్ట మధుకు జడ్పీ ఛైర్మన్‌గా అవకాశం కల్పించినా ప్రత్యర్థి పార్టీలకు చెందిన వారిపై దాడులు చేయించడం, ప్రధానంగా గతంలో దళిత యువకుడు మంథని మధూకర్‌పై హత్యా చేయించినట్లు ఆరోపణలు, గత ఏడాది క్రితం లాయరు దంపతులపై బహిరంగంగా రోడ్డుపై మధుకర్‌కు చెందిన సన్నిహితులు దాడి చేసి హత్య చేయడం వంటి హత్య రాజకీయాల విషయంలో మధూకర్‌పై తీవ్రమైన వ్యతిరేకత వ్యక్తమయింది.

కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ

నవతెలంగాణ-మంథని

మంథని ఎమ్మెల్యేగా దుద్దిళ్ల శ్రీధర్ బాబు మంథని నియోజక వర్గంలో విజయపతాకం ఎగురవేయడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో సంబరాలు నెలకొన్నాయి. శ్రీధర్ బాబు ఆదివారం మంథని రావడంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, ప్రజాప్రతినిధుల, పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు.దారి పొడవునా బాణ సంచాలను కాలుస్తూ నృత్యాలు చేస్తూ కాంగ్రెస్ జిందాబాద్ నినాదాలు చేశారు. అనంతరం మంథనిలోని శ్రీపాదరావు విగ్రహానికి, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన విజయోత్సవ ర్యాలీలో పాల్గొని మాట్లాడారు.తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, అధికారంలోకి కృషి చేసిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

ఓట్లు వేసి ఆదరించిన ప్రజలకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-గోదావరిఖని:



రామగుండం నియోజకవర్గ తెలంగాణ లేబర్ పార్టీ అభ్యర్థిగా టెలివిజన్ గుర్తుపై ఓట్లు వేసి ఆదరించిన రామగుండం నియోజకవర్గం ప్రజలకు గొర్రె రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ద్రోహులు దళిత, ద్రోహులు రాష్ట్ర తాజా మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి, రామగుండం నియోజకవర్గ తాజా మాజీ శాసనసభ్యుడు కోరుకంటి చందర్‌కి తెలంగాణ ప్రజలు, రామగుండం నియోజకవర్గ ప్రజలు ఓటుతో తగిన బుద్ధి చెప్పారని అన్నారు. అవినీతికి, అక్రమాలకు, దోపిడీకి, దౌర్జన్యానికి పాల్పడినటువంటి కోరుకంటి చందర్‌కు ప్రజలు చరమగీతం పాడారని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రామగుండం నియోజకవర్గంలో వందల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టిన, మందు, మాంసం డబ్బులు పంచిపెట్టిన ప్రజలను కొనలేరని, ప్రజా విశ్వాసాన్ని పొందలేరని, తెలంగాణ ప్రజలు ముఖ్యంగా రామగుండం నియోజకవర్గ ప్రజలు తీర్పునిచ్చిన దాన్ని అన్ని రాజకీయ పార్టీలు గెలిచిన వాళ్ళు ఓడిన వాళ్ళందరూ కూడా గుణపాఠంగా తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

జరుపుకుంటున్న కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు.

కాంగ్రెస్ నాయకుల సంబరాలు

నవతెలంగాణ-జూలపల్లి



జూలపల్లి మండల కేంద్రంలో, పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతకుంట విజయ రమణారావును అత్యధిక మెజారిటీతో గెలిపించినందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణాసంచా పేల్చి,స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పుల్లూరి వేణుగోపాలరావు, ధారబోయిన నర్సింగ్ యాదవ్, బొజ్జ శ్రీనివాస్, మనుమండ్ల శ్రీనివాస్, మహంకాళి అంజయ్య, కొమ్మ పోశాలు, బండి స్వామి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గెలిచిన ఎమ్మెల్యేలకు శుభాకాంక్షలు

న్యూ ఇండియా పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ జనగామ తిరుపతి

నవతెలంగాణ-గోదావరిఖని టౌన్:



జనగామ తిరుపతి

తెలంగాణలో శాసనసభకు జరిగిన సాధారణ ఎన్నికలలో గెలిచిన అభ్యర్థులకు న్యూ ఇండియా పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ జనగామ తిరుపతి అభినందనలు తెలిపారు. గెలుపు ఓటములు సర్వసాధారణమైనవి అని తెలంగాణ ప్రజలు మార్పు కోసం తీర్పును ఇచ్చారని, దానిని గౌరవించి గెలిచినవారు ఇచ్చిన వాగ్దానాలు నిలబెట్టుకోవాలని హితవుపలికారు. అలాగే ప్రజలను ఎలాంటి ప్రలోభాలకు గురిచేయకుండా స్వచ్ఛందంగా సమాజంలో మార్పు కోసం న్యూ ఇండియా పార్టీ నుంచి పెద్దపల్లి నియోజవర్గం అసెంబ్లీ బరిలో నిలిచినట్టు న్యూ ఇండియా పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్, పెద్దపల్లి నియోజక వర్గ అభ్యర్థి జనగామ తిరుపతి అన్నారు. ప్రజలను బలహీనులను చేయకుండా పోటీలో నిలిచిన నాకు ఓటు వేసిన ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఓడినా కూడా ఇదేవిధంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేస్తానని అన్నారు. నిజంగా ప్రజాసేవకులు ప్రజలను ప్రలోభపెట్టకుండా గెలిచినా వారే నాయకులు అని అభిప్రాయపడ్డారు. యువత రాజకీయాలను మార్చాల్సిన అవసరం ఉందని, ముందు ముందు మరింతమంది యువకులు పోటి చేసి చట్టసభలకు వెళ్ళాలని న్యూ ఇండియా పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ జనగామ తిరుపతి యువతకు పిలుపునిచ్చారు.

రామగుండంకా 'రాజ్' ఠాకూర్

కాంగ్రెస్ అభ్యర్థి రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ గెలుపు

నవతెలంగాణ-గోదావరిఖని:

రామగుండం నియోజక వర్గంలో హస్తం హవా కొన సాగింది. నియోజక వర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ ఘన విజయం సాధించారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఆదివారం వెల్లడయ్యాయి. ఇందులో భాగంగా రామగుండం నియోజక వర్గ ఓట్ల లెక్కింపు ప్రక్రియను రామగిరి మండలంలోని జేఎన్టీయూ కళాశాలలో నిర్వహించారు. ప్రధానంగా కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్‌లకు మధ్యే ఇక్కడ పోటీ జరిగింది. నియోజకవర్గంలో మొత్తం 1,52,988 ఓట్లు పోల్ కాగా, కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌కు 92,227ఓట్లు, బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్‌కు 35,433 ఓట్లు, బీజెపి అభ్యర్థి కందుల సంధ్యారాణికి 12,966 ఓట్లు, స్వతంత్ర అభ్యర్థి సోమారపు సత్యనారాయణకు 4048 ఓట్లు వచ్చాయి. కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ 56,794 ఓట్ల అధిక్యంతో తన ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి కోరుకంటి చందర్‌పై ఘన విజయం సాధించారు. అయితే మొత్తం 19 రౌండ్లలో జరిగిన రామగుండం నియోజక వర్గ ఓట్ల లెక్కింపు ప్రక్రియలో ఆది నుంచి తుది వరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థే భారీ అధిక్యంతో కొనసాగుతూవచ్చారు.



ధృవీకరణ పత్రం అందుకుంటున్న మక్కాన్‌సింగ్

రౌండ్	కాంగ్రెస్	బీఆర్ఎస్
1	6084	1513
2	5591	1763
3	5772	1430
4	5004	1830
5	4667	2127
6	3960	1277
7	5556	2318
8	4916	2342
9	4674	1983
10	4964	2004
11	4733	2053
12	4901	2258
13	4640	2212
14	4091	1983
15	4262	1586
16	3328	1478
17	5377	1701
18	5488	1993
19	2818	950
మొత్తం	92,227	35,433

మంథనిలో ఎగిరిన కాంగ్రెస్ జెండా

మరోసారి శ్రీధర్‌బాబుకు పట్టం కట్టిన మంథని ప్రజలు

నవతెలంగాణ-మంథని

మంథని నియోజకవర్గంలో హస్తం జోరు కొనసాగింది. మంథని ఎమ్మెల్యేగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఘన విజయం సాధించారు. 2018 ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులతో పాటు పలు పార్టీల అభ్యర్థులు పోటీ పడగా కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గెలుపొందారు.2023 ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీఎస్పీ, బీజేపీ పార్టీలు తలపడగా,2.36.442 ఓట్లకు పుట్ట మధూకర్‌కు 71.321 ఓట్లు రాగా, దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు 1.01.796వేల ఓట్లు వచ్చాయి. 30.475 ఓట్ల మెజార్టీతో శ్రీధర్‌బాబు ఘన విజయం సాధించారు. మంథని నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థిగా అభివృద్ధి నినాదంతో దూసుకెళ్లిన దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు మంథని నియోజకవర్గం ప్రజలు పట్టం కట్టారు. శ్రీధర్ బాబు సమీప బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధూకర్‌పై 30.475 ఓట్ల మెజార్టీతో పుట్ట మధూకర్‌పై గెలుపొందారు. కౌంటింగ్ ప్రారంభమైన మొదటి నుంచి శ్రీధర్‌బాబు తన అధిపత్యాన్ని కొనసాగిస్తూ వచ్చారు.



ధృవీకరణ పత్రం అందుకుంటున్న శ్రీధర్‌బాబు

నవతెలంగాణ

6

రాజన్న సిరిసిల్ల


సోమవారం | డిసెంబర్ 04, 2023 | www.navatelangana.com

ఉమ్మడి జిల్లాలో 8మంది ఎమ్మెల్యేలు కొత్తవారే..

నవతెలంగాణ - సిరిసిల్ల

కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని 13శాసనసభ స్థానాల్లో 8 మంది మొదటిసారిగా ఎమ్మెల్యేగా గెలిచారు. ఉమ్మడి జిల్లాలో వేములవాడ నుంచి ఆది శ్రీనివాస్, హుజురాబాద్ నుంచి పాడి కౌశిక్ రెడ్డి, చొప్పదండి నుంచి మేడిపల్లి సత్యం, కోరుట్ల నుంచి కల్వకుంట్ల సంజయ్ కుమార్, ధర్మపురి నుంచి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రామగుండం నుంచి మక్కాన్ సింగ్, మానకొండూర్ నుంచి కవ్వంపల్లి సత్యనారాయణ, హుస్నాబాద్ నుంచి పొన్నం ప్రభాకర్ తొలిసారి శాసనసభలో అడుగుపెట్టబోతున్నారు.

అలాగే హుజురాబాద్ నుంచి ఎమ్మెల్యేగా ఇంతకుముందు ఉన్న ఈటెల రాజేందర్ హుజరాబాద్ గజ్వేల్ స్థానాల్లో ఈసారి బిజెపి నుంచి పోటీ చేసి ఓటమిపాలయ్యారు. గత ఎన్నికల్లో తొలిసారి చొప్ప దండి శాసనసభ్యులుగా గెలుపొంది పనిచేసిన సుంకే రవిశంకర్ ఈసారి ఓటమిపాలయ్యారు. హుస్నాబాద్ నుంచి తొలిసారిగా శాసనసభ్యులు పనిచేసిన ఒడిదెల సతీష్ బాబు ఓటమి చెందాడు. 2009 నుంచి సిరిసిల్ల శాసనసభ్యునిగా గెలుపొందుతున్న కల్వకుంట్ల తారక రామారావు ఐదోసారి శాసనసభ్యుడిగా గెలుపొందాడు. ధర్మపురి నుంచి శాసనసభ్యునిగా గెలుపొంది మంత్రిగా కొనసాగిన కొప్పుల ఈశ్వర్ ఈసారి ఓటమి పాలయ్యారు. కోరుట్ల శాసన సభ్యునిగా నాలుగుసార్లు గెలుపొందిన కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఈసారి తన కుమారుడికి టికెట్ ఇప్పించుకొని గెలిపించుకున్నాడు. కరీంనగర్ శాసనసభ్యునిగా నాలుగోసారి గంగుల కమలాకర్ గెలుపొందాడు. రెండుసార్లు పెద్దపల్లి నుంచి గెలిచిన దాసరి మనోహర్ రెడ్డి ఈసారి ఓటమిపాలయ్యాడు. రెండుసార్లు మానకొండూరు నుంచి గెలిచిన రసమయి బాలకిషన్ ఈసారి ఓటమి చెందాడు. గత ఎన్నికల్లో శాసనసభ్యుడిగా పనిచేసిన దుద్దిల్ల శ్రీధర్ బాబు ఈసారి మళ్లీ గెలుపొందాడు. రామగుండం నుంచి గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పనిచేసిన కోరుకంటి చందర్ ఈసారి ఓటమిపాలయ్యాడు. నాలుగుసార్లు వేములవాడ శాసనసభ్యుడుగా పనిచేసిన చెన్నమనేని రమేష్ బాబుకు ఎన్నికల్లో టికెట్ ఇవ్వకుండా చల్మడ లక్ష్మీనరసింహారావుకు టికెట్ ఇవ్వగా ఆయన ఓటమిని రుచి చూశాడు.గత శాసనసభలో పనిచేసినవారు ఈసారి కల్వకుంట్ల తారకరామారావు గంగుల కమలాకర్ దుదిల్ల శ్రీధర్ బాబులు మాత్రమే మళ్లీ గెలుపొందడం గమనార్హం.



ఆది శ్రీనివాస్(కాంగ్రెస్) వేములవాడ నియోజకవర్గం



పొన్నం ప్రభాకర్(కాంగ్రెస్) హుస్నాబాద్ నియోజకవర్గం



మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్(కాంగ్రెస్) రామగుండం నియోజకవర్గం



అడ్లూరి లక్ష్మణ్‌కుమార్(కాంగ్రెస్) ధర్మపురి నియోజకవర్గం



మేడిపల్లి సత్యం(కాంగ్రెస్) చొప్పదండి నియోజకవర్గం



కవ్వంపల్లి సత్యనారాయణ(కాంగ్రెస్) మానకొండూర్ నియోజకవర్గం



కల్వకుంట్ల సంజయ్‌కుమార్(బీఆర్ఎస్) కోరుట్ల నియోజకవర్గం



పాడి కౌశిక్‌రెడ్డి(బీఆర్ఎస్) హుజూరాబాద్ నియోజకవర్గం

కేటీఆర్ ఐదోసారి ఘన విజయం

నవతెలంగాణ - సిరిసిల్ల



సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం నుంచి కేటీఆర్ ఐదో సారి ఘనవిజయం సాధించారు. ఆయనపై ఇప్పటివరకు నాలుగు సార్లు పోటీ చేసిన కేకే మహేందర్ రెడ్డి ఓటమిపాలయ్యారు. కేకే మహేందర్ రెడ్డి తప్ప మిగతా 19మంది డిపాజిట్ కోల్పోయారు. పోలైన మొత్తం 188740ఓట్లలో కేటీఆర్ (టీఆర్ఎస్)కు 89244, కేకే మహేందర్ రెడ్డి(కాంగ్రెస్)కు 59557 ఓట్లు వచ్చాయి. కేటీఆర్ తన సమీప ప్రత్యర్థి కేకే మహేందర్ రెడ్డిపై 29687ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఉదయం 8గంటల ప్రాంతంలో ప్రారంభమైన ఓట్ల లెక్కింపు మధ్యాహ్నం మూడు గంటల వరకు సాగింది. మొదటి రౌండ్ నుంచి 17వ రౌండ్ వరకు కేటీఆర్ మెజార్టీ కొనసాగింది. చివరగా కేటీఆర్ విజయం సాధించినట్లు రిటర్నింగ్ అధికారి ఆనంద్ కుమార్ ధృవీకరించారు. రోడ్ల లెక్కింపు కేంద్రానికి కాంగ్రెస్ అభ్యర్థి కెకె మహేందర్‌రెడ్డి, బీజేపీ అభ్యర్థి రాణి రుద్రమరెడ్డిలతోపాటు మిగతా అభ్యర్థులు తన అనుచర గణంతో ఉదయాన్నే లెక్కింపు కేంద్రాలకు వచ్చారు. దాదాపు పది రాములు దాటేవరకు కేంద్రంలో అటు ఇటు తిరిగిన వారు వెళ్లిపోయారు. ఓట్ల లెక్కింపు జరుగుతుండగా చివరి దశకు చేరుకోగానే అభ్యర్థుల ఫలితాలు వెల్లడి చేశారు. దీంతో బీఆర్ఎస్ మద్దతుదారులు కార్యకర్తలు లెక్కింపు కేంద్రానికి సుమారు 200మీటర్ల దూరంలో సంబరాల్లో మునిగిపోయారు.

సిరిసిల్ల నియోజకవర్గంలో అభ్యర్థుల ఓట్లు

నవతెలంగాణ - సిరిసిల్ల

సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గంలో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్ టీఆర్ఎస్ బిజెపి బీఎస్పీ తో పాటు స్వతంత్రులు బరిలో నిలిచారు టీఆర్ఎస్ అభ్యర్థి 89244 ఓట్లు సాధించి 29687 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు

అభ్యర్థుల పేర్లు	పార్టీ	పొందిన ఓట్లు
కేటీఆర్	బీఆర్ఎస్	89244
మహేందర్ రెడ్డి	కాంగ్రెస్	59557
రాణి రుద్రమ రెడ్డి	బిజెపి	18328
పిట్టల భూమేష్	బీఎస్పీ	7585
లగిసెట్టి శ్రీనివాస్	స్వతంత్ర	2568
పత్తిపాక సురేష్	స్వతంత్ర	1166
పరమేశ్వరి	స్వతంత్ర	333
కొండ రవికాంత్	స్వతంత్ర	1526
దోసల చంద్రం	స్వతంత్ర	121
డి దేవయ్య	స్వతంత్ర	136
రాగుల రాములు	ఆదాబ్ పార్టీ	408
రెడ్డి మల్ల శ్రీనివాస్	పిపిఐ	375
అన్నారసాయికుమార్	స్వతంత్ర	342
దొనికేని కష్ణ	స్వతంత్ర	750
కోడూరి బాల్‌లింగం	స్వతంత్ర	766
గౌటి గణేష్	శివసేన	1752
మధు	స్వతంత్ర	1983
టి.శ్రీనివాస్	స్వతంత్ర	183
నక్క హరీష్	స్వతంత్ర	440
ప్రవీణ్	స్వతంత్ర	157
మనోజ్	స్వతంత్ర	178
నోటా		842
మొత్తం ఓట్లు		188740

వేములవాడ నియోజకవర్గంలో హోరా హోరి

19రౌండ్లో పోటా పోటీ ఓటింగ్..

నవతెలంగాణ - వేములవాడ..

వేములవాడ స్థానిక శాసనసభ ఎన్నికల్లో భాగంగా ఆదివారం ఓట్ల లెక్కింపులో బిఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ అన్న విధంగా ఓట్లు పోల్ అయ్యాయి 19 రౌండ్లలో 100 ఓట్లతో కాంగ్రెస్ అభ్యర్థి మెజార్లో ఉన్నారు. పోస్టల్ బ్యాలెట్ లో సైతం కాంగ్రెస్ అభ్యర్థి ముందంజలోపోస్టల్ ఓట్స్ 615, ఆదిత్యంలో ఉన్నారు.బిఆర్ఎస్ అభ్యర్థికి బ్యాలెట్ ఓట్లు 332, బిజెపి అభ్యర్థికి పోస్టల్ ఓట్లు177 నమోదయ్యాయి. వేములవాడ నియోజకవర్గం 19 రౌండ్లుగా కౌంటింగ్ ఎన్నికల అధికారులు నిర్వహించారు.

రౌండ్	కాంగ్రెస్	బీఆర్ఎస్	బీజేపీ
1.	3112	2908	2355
2	3033	2743	2115
3	3105	2606	1857
4	3805	2361	2199
5	3431	3027	2126
6	3260	3325	1961
7	4960	3313	1324
8	4142	2718	1589
9	4232	3262	931
10	3562	2372	1223
11	4127	3188	1201
12	4054	4087	1270
13	4029	4087	1447
14	3795	3271	1296
15	4775	2879	1132
16	3300	2331	997
17	4259	2856	1519
18	3967	3109	1878
19	1888	2174	913

19రౌండ్లలో ఎన్నికల అధికారులు ఓట్లను లెక్కించారు. కాంగ్రెస్‌అభ్యర్థి ఆది శ్రీనివాస్‌కు నియోజవర్గ వ్యాప్తంగా 71,451 ఓట్లు పోల్ అయ్యాయి. బీఆర్ఎస్ అభ్యర్థి చెలిమెడ లక్ష్మీనరసింహారావుకు 56,870ఓట్లు వచ్చాయి. బీజేపీ అభ్యర్థి సిహెచ్ వికాస్‌కు 29వేల 710నమోదు అయ్యాయి. బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులపై ఆది శ్రీనివాస్ 14,581 ఓట్ల మెజారిటీతో విజయం కైవసం చేసుకున్నారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

నవతెలంగాణ - కొనరావుపేట : వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి ఆది శ్రీనివాస్ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహరావుపై 14298ఓట్ల మెజారిటీతో గెలుపొందగా కోనరావుపేటలో కాంగ్రెస్ నాయకులు బావుసాయిపేట, ధర్మారం పలు గ్రామాల్లో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టపాసులు పేల్చి స్వీట్లను పంచారు.పలుగ్రామాల్లో ర్యాలీలు తీశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ పై అభిమానం తో ఆది శ్రీనివాస్ కు ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.

కొదురుపాక నీలోజిపల్లిలో

నవతెలంగాణ - బోయినపల్లి : అసెంబ్లీ ఫలితాల నేపథ్యంలో మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు విజయదుందుభి మోగిస్తూ పార్టీ కార్యకర్తలందరూ ఆనందోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు.చొప్పదండి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం బి ఆర్ ఎస్ అభ్యర్థి సుంకే రవి శంకర్ పైన 37 వేళ ఓట్ల పైగా ఆధిక్యంతో గెలుపొందిన సందర్భంలో మండలం లోని నీలోజుపల్లి కొదురుపాక ఆర్ అండ్ ఆర్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ర్యాలీలతో డిజె సౌండ్‌లతో ఆనందోత్సవాలు జరుపుకున్నారు. స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం బాణాసంచా పేల్చి రంగులు చల్లుకొని అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్, నాయకులు బాలగోనీ శ్రీనివాస్ ,నాగుల వంశీ ,బోలుమాల శంకర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల విజయోత్సవ సంబురాలు

నవతెలంగాణ-గోదావరిఖని: రామగుండంలో కాంగ్రెస్ అభ్యర్థి మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ విజయోత్సవ సంబురాలు ఆదివారం మిన్నంటాయి. ఎమ్మెల్యేగా ఎన్నికల అధికారులు మక్కాన్‌సింగ్ గెలుపును ప్రకటించిన అనంతరం వేలాది కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఆయనతో రామగిరి మండలంలోని జెఎన్‌టియు కళాశాల నుంచి భారీ ర్యాలీ నిర్వహించారు. మార్గం మధ్యలో యైటింక్లయిన్‌కాలనీలో ఆయన ఊరేగింపు కొనసాగించి, అక్కడి నుంచి గోదావరిఖని వైపుగా ర్యాలీగా సాగారు. మక్కాన్‌సింగ్‌కు గజమాలలు, పూలమాలలు, బాణ సంచా కాలుస్తూ, డిజె సౌండ్‌ల మధ్య ఈ ఊరేగింపు నిర్వహించారు. రామగుండం నియోజక వర్గ ప్రజలకు ఆయన అభివాదాలు తెలుపుతూ, కృతజ్ఞతలు తెలియజేస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా గోదావరిఖని ప్రధాన చౌరస్తా వద్ద క్రేన్ ద్వారా ఆయనకు గజమాల వేసి స్వాగతం పలికారు. అనంతరం ఆయన రామగుండం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ఇక్కడ ప్రజలు ధర్మం వైపు నిలుచున్నారని అన్నారు. కేవలం ఇక్కడే కాకుండా రాష్ట్రంలో అధిక స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించడం పట్ల రాష్ట్ర ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణలో కెసిఆర్ రాక్షస పాలనకు చైతన్యవంతమైన రాష్ట్ర ప్రజలు చరమగీతం పాడారని అన్నారు. ఇక తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యాన్ని ఏర్పాటు చేస్తుందని, అన్ని వర్గాలకు న్యాయం చేస్తుందని అన్నారు. రామగుండంను అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతానని చెప్పారు.

ఎమోషనల్ సెంటిమెంట్‌కు పట్టం కట్టిన మహిళలు?

- హుజురాబాద్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి విజయం
- కాంగ్రెస్ హవాను సద్వినియోగం చేసుకోని ప్రణవ్ బాబు..

నవతెలంగాణ - జమ్మికుంట

హుజురాబాద్ నియోజకవర్గంలో ఎమోషనల్ సెంటిమెంట్ పాడి కౌశిక్‌రెడ్డి విజయానికి బాటలు వేశాయని చర్చ సాగుతుంది. బీఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ నువ్వా నేనా అన్నట్టుగా ఎన్నికల్లో పాడి కౌశిక్ గెలుపునకు మహిళల ఓట్లు కీలకమైనట్టు తెలుస్తుంది. మొత్తం 22 రౌండ్లు ఉండగా మొదటి రౌండు నుండే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి తన ఆధిపత్యాన్ని ప్రదర్శించు కుంటూ వచ్చారు. నియోజకవర్గంలో మొత్తం 2,44,514 మంది ఓటర్లు ఉన్నారు. 305 బూత్‌లలో 2,07,000 మంది ఓటు హక్కును వినియోగించుకు న్నారు. పోస్టల్ బ్యాలెట్‌లో 1981 ఓట్లు పోలయ్యా యి. బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌కు 63,460 ఓట్లు, కాంగ్రెస్ అభ్యర్థి ప్రణవ్ బాబుకు 53,164 ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డికి 80,333 ఓట్లు వచ్చాయి. 16,873 వేల ఓట్ల తేడాతో విజయం సాధించారు.

2018 శాసనసభ జనరల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పాడి కౌశిక్‌రెడ్డి పోటీ చేయగా, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఈటల రాజేందర్ గెలుపొందారు. ఇప్పుడు బీజేపీ అభ్యర్థిగా పోటీచేసిన ఈటల రాజేందర్‌పై బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పాడి కౌశిక్‌రెడ్డి పోటీ చేసి ఘన విజయం సాధించారు.

సెంటిమెంటుకు పట్టం కట్టిన మహిళలు

బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డితోపాటు ఆయన భార్య శాలినిరెడ్డి, కూతురు ముగ్గురు కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. కమలాపూర్ మండల కేంద్రంలో ప్రచారంలో 'నన్ను చంపుకుంటారో సాదుకుంటారో ఆలోచన చేయాలని' అన్నారు. తనకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. 'గెలిపిస్తే ఈ నెల మూడున విజయ యాత్రకు నేను వస్తానని, ఓడిస్తే నాతోపాటు నా భార్య, కూతురు చనిపోతామని.. మా శవయాత్రకు మీరు రండి' అని కౌశిక్‌రెడ్డి మాట్లాడిన సెంటిమెంట్ ఎమోషనల్ మాటలకు మహిళలు కరిగిపోయి ఓట్లు వేశారని అన్ని మండలాల్లో చర్చలు జరుగుతున్నాయి. అంతేకాకుం డా కౌశిక్‌రెడ్డి భార్య ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ కొంగు చాపి అడుగుతున్న ఈసారి గెలిపించాలని వేడుకున్నారు.

ఆరు నెలల నుండి ప్రచారం

ఆరు మాసాల నుండి కౌశిక్ రెడ్డి నియోజకవర్గంలోనే ఉంటూ, తనను గెలిపించాలని కోరుతూ ఐదు మండలాలలో సుడిగాలి పర్యటన చేస్తూ, విస్తృత ప్రచారం నిర్వహించడం కూడా గెలుపుకు కలిసి వచ్చిన అంశంగా పరిగణించవచ్చు.

కాంగ్రెస్ హవాను వినియోగించుకోని ప్రణవ్

కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసిన వొడితల ప్రణవ్ బాబు రాష్ట్రవ్యాప్తంగా వీచిన కాంగ్రెస్ గాలిని తనకు అనుకూలంగా మలుచుకోలేక పోయారు అనడంలో ఎలాంటి సందేహం లేదు. రాజకీయ అనుభవం లేకపోవడం, నియోజకవర్గంలో ఉన్న నాయకులు ఎవరు ఎలాంటి వాళ్లు అనే విషయం స్పష్టంగా తెలియకపోవడం, వారి సేవలను కాంగ్రెస్ పార్టీకి సరైన విధంగా వినియోగించుకోలేదనే చర్చ సాగుతోంది. గ్రామాల్లో నాయకత్వ లోపంతో ప్రజలు ఓటు వేయడానికి సిద్ధంగా ఉన్నప్పటికీ, వారి ఓటును తన వైపు మలుచుకోలేక పోవడం, గ్రామాల్లో ఉన్న కార్యకర్తలను యాక్టివ్‌గా, అప్రమత్తంగా


గాంధీ విగ్రహానికి నివాళ్లర్పిస్తున్న కౌశిక్‌రెడ్డి

ఉంచకపోవడం పెద్ద లోపంగా విశ్లేషకులు భావిస్తున్నారు. చివరి టైంలో కాంగ్రెస్ పార్టీ బీఫామ్ తెచ్చుకోవడం, తక్కువ టైంలో అంతగా పరిచయం లేని ఐదు మండలాల నాయకులతో కలిసి తిరిగినప్పటికీ ప్రణవ్ బాబు ఓటర్లను తన ఉపన్యాసంతో ప్రజలను ఆకట్టుకోలేదనేది రాజకీయ విశ్లేషకుల మాట.

బీఆర్ఎస్ పార్టీ సంబరాలు

హుజురాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడంతో ఆ పార్టీ నాయకులు ఆదివారం సాయంత్రం టపాసులు పేల్చి, స్వీట్లు పంచిపెట్టి సంబరాలు చేసుకున్నారు. ఎమ్మెల్యేగా గెలిచి తొలిసారిగా కౌశిక్‌రెడ్డి జమ్మికుంటకు విచ్చేయగా ఆయనను పూలమాలలతో, శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్‌రావు, వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్నకోటి, సింగిల్ విండో చైర్మన్ పోనగంటి సంపత్, బీఆర్ఎస్ పార్టీ అర్బన్ అధ్యక్షుడు టంగుటూరు రాజ్ కుమార్, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి ఎమ్మెల్యేగా మేడిపల్లి సత్యం గెలుపు


ఆర్వో ప్రఫుల్ దేశాయ్ చేతుల మీదుగా సర్టిఫికెట్ అందుకుంటున్న మేడిపల్లి సత్యం

నవతెలంగాణ - చొప్పదండి : సార్వత్రిక ఎన్నికల ఫలితాలలో భాగంగా ఆదివారం వెలువడి ఫలితాలలో చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యేగా మేడిపల్లి సత్యం భారీ మెజార్టీతో గెలుపొందారు. సమీప ప్రత్యర్థి అయిన బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్‌కు 52వేలా 956 ఓట్లు రాగా, మేడిపల్లి సత్యంకు 90వేలా395 ఓట్లు సాధించి 37వేలా 439 ఓట్ల మెజార్టీ గెలుపొందారు. మూడో స్థానంలో బీజేపీ విలువగా అభ్యర్థి బొడిగె శోభకు 26వేలా 669 ఓట్లు, నాలుగో స్థానంలో బీఎస్పీ అభ్యర్థి కొంకటి శేఖర్‌కు 5,153ఓట్లు వచ్చాయి. నోటాకు 12,60 ఓట్లు పడ్డాయి. మొత్తం పోలైన ఓట్లు లక్షా82వేలా 188. గెలుపొందిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేడిపల్లి సత్యం చొప్పదండి నియోజకవర్గ ఎన్నికల అధికారి ప్రఫుల్ దేశాయ్ చేతుల మీదుగా సర్టిఫికెట్‌ను అందుకున్నారు.

మేడిపల్లి గెలుపు పట్ల కాంగ్రెస్ సంబరాలు

నవతెలంగాణ - చొప్పదండి : చొప్పదండి నియోజకవర్గంలో ఆదివారం వెలువడి సార్వత్రిక ఎన్నికల ఫలితాలలో అత్యధిక మెజార్టీతో తెలంగాణ మలిదశ ఉద్యమకారుడైన డాక్టర్ మేడిపల్లి సత్యం గెలుపు పట్ల నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో కాంగ్రెస్ నాయకుల సంబరాలు అంబరాన్నంటాయి. పది సంవత్సరాలు ప్రతిపక్షంలో కొనసాగినప్పటికీ ముంపు గ్రామాల బాధితుల పక్షాన, మిడ్ మానేర్ నిర్వాసితులు, అకాల వర్షాలతో నష్టపోయిన రైతుల పక్షాన, మద్దతు ధరపై అనేక సమస్యలతో నిరంతరం ప్రజల మధ్యలో, ఉంటూ అనేక పోరాటాలు చేశారు. ప్రజలు తమ సమస్యలపై పోరాటం చేసినందుకు ఆయన పక్షానే నిలిచారు. ప్రతినిత్యం ప్రజల మధ్యలో ఉంటూ, సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నాడని గుర్తించి విద్యావంతుడైన మేడిపల్లి సత్యంకు పట్టం కట్టడం ప్రజలు తనకిచ్చిన అరుదైన గౌరవమని స్థానిక నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు వర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మేడిపల్లి మండలంలో..



నవతెలంగాణ - రామడుగు : చొప్పదండి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేడిపల్లి సత్యం బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్‌పై 36వేలా 910ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు, దేశరాజుపల్లి సర్పంచ్ కోల రమేష్, పార్టీ మండల అధ్యక్షుడు బొమ్మెరవేణి తిరుపతి, దేశరాజుపల్లి ఉపసర్పంచు మాడుగుల రత్నాకర్‌రెడ్డి, నాయకులు యండి.రసూల్, కంకాణాల శ్రీనివాస్, ఎడ్మ దామోదర్‌రెడ్డి, దొబ్బల ఎల్లేష్ కుమార్, పూదరి సంపత్, ఎడ్మ రాంరెడ్డి, ఎడ్మ మనోహర్‌రెడ్డి, బండారి మధు, ఎడ్మ అశోక్‌రెడ్డి, మాడుగుల శ్రీనివాస్, యెగుర్ల కనుకయ్య, వెల్మల కొమురయ్య, మడుపు ప్రకాష్, మడుపు వేణు పాల్గొన్నారు.

సైదాపూర్‌లో కాంగ్రెస్ సంబరాలు

నవతెలంగాణ - సైదాపూర్

హుస్నాబాద్ ఎమ్మెల్యే పొన్న ప్రభాకర్ 19,344 ఓట్ల మెజార్టీతో గెలుపొందడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు సైదాపూర్ మండలంలో సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సీనియర్ నాయకులు పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలిపారు.

నోటాకు 17,582 ఓట్లు..



నవతెలంగాణ - భగత్‌నగర్

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 13 నియోజకవర్గాల్లో నోటా(ఎవరూ కాదు)కు వచ్చిన ఓట్ల శాతం ఎమ్మెల్యే అభ్యర్థుల పట్ల ప్రజల అయిష్టతను బహిర్గతం చేసింది. ఆయా నియోజకర్గాల్లో నోటాకు వచ్చిన ఓట్లు మానకొండూర్ 1998 (0.56), హుస్నాబాద్ 1252 (0.56), హుజూరాబాద్ 1208 (0.48), కరీంనగర్ 1269(0.52), చొప్పదండి 1260(0.54), సిరిసిల్ల 842(0.34), వేములవాడ 1280(0.57), పెద్దపల్లి-865(0.37), రామగుండం-1572 (0.69), మంథని-776(0.32), జగిత్యాల- 1471(0.57), కోరుట్ల-1391 (0.62), ధర్మపురి-2392 (1.01). మొత్తం 17వేలా 582ఓట్లతో 0.55శాతం ఓట్లు నోటాకు వచ్చాయి.

హుజురాబాద్‌లో బీఆర్ఎస్ సంబరాలు



నవతెలంగాణ - హుజురాబాద్

హుజురాబాద్ ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి విజయం సాధించడం పట్ల ఆదివారం రాత్రి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద నాయకులు సంబరాలు జరుపుకున్నారు. టపాసులు కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, మాజీ మార్కెట్ చైర్మన్ కె.శ్రీనివాస్ యాదవ్, సింగిల్‌విండో చైర్మన్ కొండల్‌రెడ్డి మండల అధ్యక్షుడు ఐలయ్య, కౌన్సిలర్లు తిరుమల్‌రెడ్డి, ముత్యంరాజు, రమాదేవి, తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, కుమారస్వామి, కేశిరెడ్డి లావణ్య, సామాజిక సహాయకర్త వర్ధినేని రవీందర్రావు, పుల్లూరి ప్రభాకర్‌రావు, నాయకులు చింత శ్రీనివాస్, పంజాల కుమారస్వామి చందా గాంధీ, టి.శివకృష్ణ, బిక్షపతి, దిల్ శ్రీనివాస్, ప్రభాకర్, శ్రీధర్, భూసారపు బాపురావు పాల్గొన్నారు.

ప్రజా తీర్పును గౌరవిస్తా.. : రసమయి బాలకిషన్



నవతెలంగాణ - తిమ్మాపూర్

ప్రజలు మార్పును కోరుకున్నారు, ప్రజా తీర్పును గౌరవిస్తానని మానకొండూర్ బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ రసమయి బాలకిషన్ అన్నారు. ఎన్నికల ఫలితాల అనంతరం క్యాంపు కార్యాలయానికి నియోజకవర్గంలోని బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు రావడంతో వారికి రసమయి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానకొండూర్ నియోజకవర్గ ప్రజలకు పదేండ్ల కాలం పాటు ఎమ్మెల్యేగా సేవ చేశానని.. రాజకీయాల్లో గెలుపోటములు సహజమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు మార్పు కోరుకున్నారని అన్నారు. ఓటమితో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కుంగిపోవద్దని, ప్రతి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల కోసం పనిచేస్తానిస్పష్టం చేశారు.

కేసీఆర్ పాలన విరగడైనందుకు సంతోషం

-కాంగ్రెస్, రేవంత్ రెడ్డిలకు అభినందనలు

-బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్

నవతెలంగాణ - కరీంనగర్

కేసీఆర్ మూర్ఖత్వపు పాలన విరగడైనందుకు సంతోషంగా ఉందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యానించారు. ఆదివారం నగరంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ ప్రజల పక్షాన నిలబడి బీజేపీ పోరాడితే చివరకు కాంగ్రెస్ లాభపడిందన్నారు. కాంగ్రెస్ పార్టీకి, రేవంత్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. కరీంనగర్ విషయానికొస్తే ప్రతిసారి తన ఓట్ల శాతం పెరుగుతోందన్నారు. కేటీఆర్ అధికారంలో ఉన్నన్నాళ్లు మీడియాకు విలువ ఇవ్వలేదన్నారు. ఇప్పుడు ప్రతిపక్షంలోకి వచ్చేసరికి ఎక్కడ లేని గౌరవం ఇస్తుండన్నారు. నేను ఫిర్యాదు చేసే వరకు 43, 289 పోలింగ్ బూత్ లలో ఓట్లు లెక్కించనేలేదు. అట్లాగే పోస్టల్ బ్యాలెట్ ఓట్లు ఫస్ట్ అయినా చేయాలి.. లేదా చివర్లో అయినా చెప్పాలి, కానీ విచిత్రంగా మధ్యలో ఎట్లా లెక్కిస్తారని ప్రశ్నించారు. సమావేశంలో బీజేపి రాష్ట్ర నాయకులు విఠల్, జయశ్రీ, సిరిసిల్ల ఎమ్మెల్యే అభ్యర్థి రాణిరుద్రమ, గుగ్గిల్ల రమేష్, అజయ్‌వర్మ పాల్గొన్నారు.

వీణవంకలో కాంగ్రెస్ సంబరాలు



నవతెలంగాణ - వీణవంక

రాష్ట్రంలో ఆదివారం వెలువడిన శాసనసభ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలుపొంది అధికారం చేపట్టబోతున్నందున ఆదివారం మండల కేంద్రంలో ఆ పార్టీ నాయకులు సంబరాలు నిర్వహించారు. మండల అధ్యక్షుడు చింతల శ్యామ్ సుందర్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని టపాసులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఎంపీటీసీ రాంచందర్, నాయకులు నల్ల కొండాల్‌రెడ్డి, పుల్లురి కుమార్, నేతలు ఉపేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, తాళ్లపెల్లి సమ్మయ్య, బిక్షపతి, గట్టయ్య, అజయ్ పాల్గొన్నారు.

శంకరపట్నంలో కాంగ్రెస్ విజయోత్సవ ర్యాలీ



నవతెలంగాణ - శంకరపట్నం

మానకొండూర్ ఎమ్మెల్యేగా కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గెలుపతో శంకరపట్నంలో పీసీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బత్తిని శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి పెట్రోల్‌బంక్ వరకు టపాసులు పేలుస్తూ ఎమ్మెల్యే గెలుపు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.

మేడిపల్లి సత్యంను కలిసిన నూనె శేఖర్



నవతెలంగాణ - చొప్పదండి

చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలిసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేడిపల్లి సత్యంను మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు, సత్యం వీరాభిమాని నూనె శేఖర్ ముదిరాజ్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎన్నికల్లో సత్యం గెలువాలని ఇటీవల శేఖర్ కోటిలింగాలలో ముడుపు కట్టి ప్రత్యేక పూజలు చేశారు.

హస్తగతమైన 'చొప్పదండి'





- ఎమ్మెల్యేగా మేడిపల్లి సత్యం విజయం
- కాంగ్రెస్‌కు నాల్గవసారి చిక్కిన చొప్పదండి

నవతెలంగాణ - గంగాధర

చొప్పదండి శాసనసభ నియోజకవర్గం హస్తం పార్టీ పరమైంది. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో హస్తం హవా కొనసాగగా, చొప్పదండి ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీకి చెందిన మేడిపల్లి సత్యం భారీ మెజార్టీతో విజయం సాధించారు. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌పై కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యం 36వేల 910ఓట్ల మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిచారు. కాంగ్రెస్ అభ్యర్థి మేడిపల్లి సత్యంకు 89వేల 757ఓట్లు పోల్ కాగా, బీఆర్ఎస్ అభ్యర్థి సుంకె రవిశంకర్‌కు 52వేల 847ఓట్లు, బీజేపీ అభ్యర్థి బొడిగె శోభకు 26వేల 507 ఓట్లు వచ్చాయి. చొప్పదండి నియోజకవర్గంలోని ఈవీఎంలలో నిక్షిప్తమైన ఓట్లు అన్ని రౌండ్లలోనూ లెక్కింపు చేయగా, ప్రతి రౌండ్‌లోనూ మేడిపల్లి సత్యంకు మెజార్టీ వచ్చింది.

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంతో చొప్పదండి నియోజక వర్గంలో రెండు టర్ములు బీఆర్ఎస్‌కు ప్రజలు పట్టం కట్టారు. తొలుత 2014లో బొడిగె శోభ ఇక్కడి నుండి బీఆర్ఎస్ నుంచి ఎన్నిక కాగా, 2018లో సుంకె రవిశంకర్ గెలిచారు. 1983లో టీడీపీ ఆవిర్భవించగా, ఆ పార్టీ పక్షాన మాధవరెడ్డి ఒక టర్ము ఎమ్మెల్యేగా గెలవగా, న్యాలకొండ రాంకిషన్‌రావు 3 టర్ములు ఎమ్మెల్యేగా గెలిచారు. టీడీపీ పక్షాన 3 టర్ములు ఎమ్మెల్యేగా గెలిచిన ఏకైక వ్యక్తి రాంకిషన్‌రావు కాగా, ఆ తర్వాత ఇక్కడి జనం ఒక్కరికి ఒకేసారి ఎమ్మెల్యేగా అవకాశం కల్పిస్తున్నారు. 1962లో చొప్పదండి నియోజకవర్గం ఆవిర్భవించగా ఆ సమయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన బి.రాములు ఎమ్మెల్యేగా గెలవగా, అదే పార్టీ నుంచి 1978లో న్యాలకొండ శ్రీపతిరావు విజయం సాధించారు. ఆ తర్వాత 1999లో కోడూరి సత్యనారాయణగౌడ్ గెలవగా, చొప్పదండి నియోజక వర్గం ఆవిర్భవించిన 60 ఏళ్లలో కాంగ్రెస్ పక్షాన ఎమ్మెల్యేగా విజయం సాధించిన నాల్గవ వ్యక్తి మేడిపల్లి సత్యం.

చిక్కని ఓటర్ల నాడి..

చొప్పదండి శాసనసభ నియోజకవర్గంలోని ఓటర్ల నాడి అంతుచిక్కక నేతల తలరాతలు తలకిందులౌతున్నాయి. 2014లో మేడిపల్లి సత్యం టీడీపీ పక్షాన పోటీలో నిలవగా, 2018లో కాంగ్రెస్ తరపున పోటీచేసి ఓటమి చవిచూశారు. అయినా పట్టు వదలని విక్రమార్కుడిలా చొప్పదండి జనం వెంటే ఉంటూ ప్రజా సమస్యల్లో తనదైన తీరులో పాత్రను పోషిస్తూ నేటి ఎన్నికల వరకు ముందుకు సాగారు. 2023 ఎన్నికల్లోనూ కాంగ్రెస్ టిక్కెట్టు చేజిక్కించుకుని ఎన్నికల బరిలో నిలవగా, రాష్ట్రంలో వీచిన హస్తం హవాకు తోడు రెండు టర్ములు ఓటమి చవి చూసిన మేడిపల్లి సత్యంకు సానుభూతి తోడైంది. అయితే చొప్పదండి ఓటర్లు ఎవరికైనా ఒకే చాన్సు ఇస్తూ వస్తుండగా, సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు, తాను చేపట్టిన అభివృద్ధితో రెండో టర్ము విజయం సాధించవచ్చనే దీమాతో బీఆర్ఎస్ పక్షాన పోటీలో నిలిచిన సుంకె రవిశంకర్ ఓటమి పాలైయ్యారు. చొప్పదండి జనం ఇస్తున్న విలక్షణమైన తీర్పుతో నేతల గుండెల్లో గుబులు పుడుతుండగా, ఇక్కడి నుండి రెండోసారి ఎవరు కూడా పోటీలో నిలవద్దనే సంకేతాలు బలంగా వీస్తున్నాయి.

మానకొండూరు ఎమ్మెల్యేగా కవ్వంపల్లి

నవతెలంగాణ - తిమ్మాపూర్

మానకొండూర్ శాసనసభ నియోజకవర్గ ఎమ్మెల్యేగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గెలుపొందారు. బీఆర్ఎస్ అభ్యర్థి రసమయి బాలకిషన్‌పై సుమారు 32వేల 365ఓట్ల మెజారిటీతో డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ విజయం సాధించారు. కవ్వంపల్లికి జిల్లా ఎన్నికల అధికారి గెలుపు పత్రాన్ని అందజేశారు. ఆయన వెంట కవ్వంపల్లి అనురాధ, కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



గెలుపు పత్రాన్ని చూపుతున్న కవ్వంపల్లి సత్యనారాయణ

గెలుపుపై సంబరాలు

గతంలో రెండు పర్యాయాలుగా ఓడిపోయిన డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఈ ఎన్నికల్లో గెలుపొందడంతో నియోజకవర్గం వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకులు బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

గన్నేరువరం మండలంలో కవ్వంపల్లికి 2334 మెజార్టీ

నవతెలంగాణ - గన్నేరువరం

మానకొండూర్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ 31,743 వేల మెజార్టీతో ప్రత్యర్థి ఇరుపుల బాలకిషన్‌పై గెలుపొందడంతో మండలంలోని వాడవాడలా కాంగ్రెస్ శ్రేణులు టపాసులు కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. గన్నేరువరం మండల వ్యాప్తంగా కాంగ్రెస్‌కు 2334 మెజార్టీ అందించిన ప్రజలు, నాయకులకు మండల అధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి, రాష్ట్ర యూత్ కౌన్సిల్ సభ్యుడు అల్లూరి శ్రీనాథ్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



సంబరాల్లో కాంగ్రెస్ శ్రేణులు

ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సంబరాలు



నవతెలంగాణ - కరీంనగర్

కొత్తగూడెంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు గెలుపు, రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపు సందర్భంగా ఆదివారం కరీంనగర్‌లోని బద్దం ఎల్లారెడ్డి భవన్ ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. టపాకాయలు కాలుస్తూ, స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీపీఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్‌రెడ్డి, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి, సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు పైడిపల్లి రాజు, పంజాల శ్రీనివాస్, నాయకులు న్యాలపట్ల రాజు, ఏఐఎస్ఎఫ్ నాయకులు నునావత్ శ్రీనివాస్ నాయక్, మామిడిపల్లి హేమంత్, కసిరెడ్డి సందీప్ రెడ్డి, అడపా సాయి, వినయ్‌రెడ్డి పాల్గొన్నారు.

నిరంతరం ప్రజా సేవకుడిగా పనిచేస్తా

- నేటి నుంచి అభివృద్ధే నా ధ్యాస
- నియోజకవర్గ ప్రజలకు రుణపడిఉంటాను
- కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్

నవతెలంగాణ - కరీంనగర్



ఆదరించి ఆశీర్వదించిన కరీంనగర్ నియోజకవర్గ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారికి సేవకుడిగా పనిచేస్తానని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. ఆదివారం ఎన్నికల ఫలితాల నేపథ్యంలో కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాలలో ఏర్పాటు చేసిన మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మాత్రమే తాము రాజకీయాల గూర్చి ఆలోచిస్తామని, ఆ తరువాత తమ ధ్యాస అంత అభివృద్ధిపైనే ఉంటుందన్నారు. కరీంనగర్ నియోజకవర్గ ప్రజలకు శిరస్సువంచి కృతజ్ఞతలు తెలిపారు. నాల్గోసారి ఎమ్మెల్యేగా చేసిన కరీంనగర్ నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని తెలిపారు. కరీంనగర్‌లో అభివృద్ధి కొనసాగుతుందన్నారు. శాంతిభద్రతలకు పెద్ద పీట వేస్తామన్నారు. తన గెలుపునకు కృషి చేసిన బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈటల కోటను బద్దలు కొట్టిన కౌశిక్‌రెడ్డి

నవతెలంగాణ - హుజూరాబాద్

హుజూరాబాద్ నియోజకవర్గం లో ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మలుచుకున్న కంచు కోటను 2023 లో జరిగిన సాధారణ ఎన్నికల్లో విజయం సాధించడం ద్వారా పాడి కౌశిక్ రెడ్డి బద్దలు కొట్టారు. 2018లో హుజూరాబాద్ నియోజకవర్గం నుండి ఈటల రాజేందర్ బీఆర్ఎస్ పార్టీ నుండి, కాంగ్రెస్ పార్టీ నుండి పాడి కౌశిక్‌రెడ్డి పోటీ చేశారు. ఈటల రాజేందర్ 43వేల 719 ఓట్ల మెజార్టీతో గెలిచారు. తర్వాత జరిగిన పరిణామాలతో కౌశిక్‌రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు. 2021లో జరిగిన ఉప ఎన్నికల్లో సెంటిమెంటుతో విజయం సాధించిన ఈటల రాజేందర్‌ను ఎలాగైనా ఓడించాలనే పట్టుదలతో కౌశిక్‌రెడ్డి తీవ్రంగా కృషి చేశారు. ఈటల రాజేందర్‌కు చెక్ పెట్టాలంటే కౌశిక్‌రెడ్డి లాంటి యువకుడు ఉంటేనే బాగుంటుందనే ఉద్దేశంతో బీఆర్ఎస్ అధిష్టానం ఆయనకు ఎమ్మెల్సీ పదవితో పాటు ప్రభుత్వ విప్ పదవి ఇచ్చింది. దీంతో కౌశిక్‌రెడ్డి నియోజకవర్గంలో పట్టు సాధించడం కోసం ఎన్నికలు లేకపోయినప్పటికీ కాలికి బలపం కట్టకుండా ఇంటింటికి తిరిగారు. టికెట్ ప్రకటించకముందు నుంచే ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటూ నేరుగా ప్రజలతో సంబంధాలు కొనసాగించారు. నామినేషన్ వేసిన దగ్గర నుండి ఒక పద్ధతి ప్రకారం ప్రచారం నిర్వహిస్తూ ప్రత్యర్థుల అంచనాలకు చిక్కకుండా వ్యూహాలు పన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి ప్రణవ్ బాబుకు టికెట్ రావడంతో కొంతమేరకు కాంగ్రెస్ గెలుస్తుంది అనే ప్రచారం జరిగినప్పటికీ కౌశిక్ రెడ్డి మాత్రం తను అనుకున్నట్టుగా ప్రచార నిర్వహించారు. ఒక్కసారి ఛాన్స్ ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా అంటూ నియోజకవర్గంలో రెండు సార్లు పర్యటన చేశారు. ఈటల రాజేందర్ హుజూరాబాద్ తో పాటు గజ్వేల్ కూడా పోటీ చేస్తామని చెప్పడంతో ఆయన ఇక ఇక్కడ ఉండడని గజ్వేల్‌కే పరిమితమైతాడని ప్రచారం జరిగింది. రెండు చోట్ల విజయం సాధిస్తారని ఈటల రాజేందర్ భావించడం తప్పు అయిందని బీజేపీ నాయకులు, కార్యకర్తలు వాపోతున్నారు. ప్రజలు ఏడుసార్లు గెలిపించిన తర్వాత కూడా మరో ప్రాంతంలో నిలబడడం కూడా ఓటమికి కారణమైంది. ప్రచారంలో కౌశిక్‌రెడ్డితో పాటు ఆయన సతీమణి పాడి శాలినిరెడ్డి, కూతురు శ్రీనికరెడ్డి సైతం నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలు తిరుగుతూ ఒక్కసారి గెలిపించాలని వేడుకోవడం మహిళలు కౌశిక్‌రెడ్డిని గెలిపించాలని భావన పెరిగింది. ఈటెల రాజేందర్ ప్రచారానికి రాకపోవడం ప్రచార బాధ్యత అంతా ఆయన సతీమణి జమునారెడ్డి చూడడం కొంత మేరకు ప్రజల్లో ఒక రకమైన అభిప్రాయాన్ని కలిగించింది.



కౌశిక్‌రెడ్డికి గెలుపు ధృవపత్రం అందజేస్తున్న ఆర్వో ఎస్.రాజు

16,873 ఓట్ల మెజార్టీతో

హుజూరాబాద్ శాసనసభ నియోజకవర్గానికి జరిగిన ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్‌పై 16,873 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. మొత్తం 22 రౌండ్లలో బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి 80,003 ఓట్లు సాధించారు. పోస్టల్ బ్యాలెట్లు 330 కలుపుకొని మొత్తం మొత్తం ఆయన సాధించిన ఓట్లు 80 వేల 333, కాగా ద్వితీయ స్థానంలో నిలిచిన ఈటల రాజేందర్‌కు 62,845 ఓట్లు, పోస్టల్ బ్యాలెట్లు 615 రాగా మొత్తం కలిపి 63వేల 460ఓట్లు వచ్చాయి. తృతీయ స్థానంలో నిలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఒడితల ప్రణవ్ బాబు 52,461 ఓట్లు సాధించగా పోస్టల్ బ్యాలెట్లు 703 సాధించారు. మొత్తం ఓట్లు ఆయనకు 53,164 ఓట్లు వచ్చాయి, హుజూరాబాద్ నియోజకవర్గంలో మొత్తం ఓట్ల సంఖ్య 2,49,558 ఉండగా ఇందులో పురుష ఓటర్లు 1,21,809, మహిళా ఓటర్లు 1,27,743మంది, ఇతరులు ఆరుగురు కలరు. ఎన్నికల్లో పోలైన ఓట్లు 2,07,609. వీరిలో పురుషులు 1,02,194, మహిళలు 1,05,410, ఇతరులు ఐదుగురు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోస్టల్ బ్యాలెట్లు 2014ఉపయోగించకోగా అత్యధిక పోస్టల్ బ్యాలెట్లు 703 కాంగ్రెస్‌కు లభించాయి, బీజేపీకి 615, బీఆర్ఎస్‌కు 330 వచ్చాయి.

గెలిచిన అభ్యర్థులు

1. సిర్పూర్
అభ్యర్థి : పాల్వాయి హరీష్‌బాబు
సమీప అభ్యర్థి : కోనేరు కోనప్ప
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 63043
మెజార్టీ : 3043

2. చెన్నూర్ (ఎస్సీ)
అభ్యర్థి : వివేక్ వెంకటస్వామి
సమీప అభ్యర్థి : బాల్కసుమన్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 87541
మెజార్టీ : 37515

3. బెల్లంపల్లి (ఎస్సీ)
అభ్యర్థి : గడ్డం వినోద్
సమీప అభ్యర్థి : దుర్గం చిన్నయ్య
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 82217
మెజార్టీ : 36878

4. మంచిర్యాల
అభ్యర్థి : ప్రేమ్‌సాగర్‌రావు
సమీప అభ్యర్థి : రఘునాథ్‌రావు
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 105486
మెజార్టీ : 66116

5. ఆసిఫాబాద్ (ఎస్టీ)
అభ్యర్థి : కోవలక్ష్మి
సమీప అభ్యర్థి : శ్యాంనాయక్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 82,951
మెజార్టీ : 22832

6. ఖానాపూర్ (ఎస్టీ)
అభ్యర్థి : వెడ్మ బొజ్జు
సమీప అభ్యర్థి : జాన్సన్ నాయక్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 53921
మెజార్టీ : 4289

7. ఆదిలాబాద్
అభ్యర్థి : పాయల్ శంకర్
సమీప అభ్యర్థి : జోగు రామన్న
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 66468
మెజార్టీ : 6147

8. బోథ్ (ఎస్టీ)
అభ్యర్థి : అనిల్ జాదవ్
సమీప అభ్యర్థి : సోయం బాపురావు
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 76297
మెజార్టీ : 23023

9. నిర్మల్
అభ్యర్థి : ఏలేటి మహేశ్వర్‌రెడ్డి
సమీప అభ్యర్థి : ఇంద్రకరణ్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 106400
మెజార్టీ : 50,703

10. ముధోల్
అభ్యర్థి : రామారావు పటేల్
సమీప అభ్యర్థి : విఠల్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 97501
మెజార్టీ : 15489

11. ఆర్మూర్
అభ్యర్థి : పైడి రాకేశ్‌రెడ్డి
సమీప అభ్యర్థి : పొద్దుటూరి వినయ్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 72,658
మెజార్టీ : 29,669

12. బోధన్
అభ్యర్థి : పి.సుదర్శన్‌రెడ్డి
సమీప అభ్యర్థి : షకీల్ ఆమేర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 66,963
మెజార్టీ : 3,062

13. జుక్కల్ (ఎస్సీ)
అభ్యర్థి : తోట లక్ష్మికాంతారావు
సమీప అభ్యర్థి : హన్మంత్‌షిండే
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 64,489
మెజార్టీ : 1,152

14. బాన్సువాడ
అభ్యర్థి : పోచారం శ్రీనివాస్‌రెడ్డి
సమీప అభ్యర్థి : ఏనుగు రవీందర్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 76,278
మెజార్టీ : 23,464

15. ఎల్లారెడ్డి
అభ్యర్థి : మదన్‌మోహన్‌రావు
సమీప అభ్యర్థి : జాజాల సురేందర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 86,989
మెజార్టీ : 24,001

16. కామారెడ్డి
అభ్యర్థి : వెంకటరమణారెడ్డి
సమీప అభ్యర్థి : కేసీఆర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 66,652
మెజార్టీ : 6,741

17. నిజామాబాద్ (అర్బన్)
అభ్యర్థి : ధన్‌పాల్ సూర్యనారాయణగుప్త
సమీప అభ్యర్థి : షబ్బీర్‌అలీ
పోలైన ఓట్లు : 1,84,332
వచ్చిన ఓట్లు : 75,240
మెజార్టీ : 15,387

18. నిజామాబాద్ (రూరల్)
అభ్యర్థి : రేకులపల్లి భూపతిరెడ్డి
సమీప అభ్యర్థి : బాజిరెడ్డి గోవర్ధన్
పోలైన ఓట్లు : 1,95,018
వచ్చిన ఓట్లు : 78,378
మెజార్టీ : 21,963

19. బాల్కొండ
అభ్యర్థి : వేముల ప్రశాంత్‌రెడ్డి
సమీప అభ్యర్థి : ముత్యాల సునీల్‌కుమార్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 70,417
మెజార్టీ : 4,553

20. కోరుట్ల
అభ్యర్థి : డాక్టర్ కే.సంజయ్
సమీప అభ్యర్థి : ధర్మపురి అర్వింద్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 72,115
మెజార్టీ : 10,305

21. జగిత్యాల్
అభ్యర్థి : డాక్టర్.సంజయ్
సమీప అభ్యర్థి : టీ.జీవన్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 70,243
మెజార్టీ : 15,822

22. ధర్మపురి (ఎస్సీ)
అభ్యర్థి : అడ్లూరిలక్ష్మణ్‌కుమార్
సమీప అభ్యర్థి : కొప్పుల ఈశ్వర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 91,393
మెజార్టీ : 22,039

23. రామగుండం
అభ్యర్థి : మక్కాన్‌సింగ్‌ఠాకూర్
సమీప అభ్యర్థి : కోరుకంటి చందర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 92,227
మెజార్టీ : 56,794

24.మంథని
అభ్యర్థి : దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
సమీప అభ్యర్థి : పుట్టమధు
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,03,822
మెజార్టీ : 31,380

25. పెద్దపల్లె
అభ్యర్థి : విజయరమణరావు
సమీప అభ్యర్థి : దాసరి మనోహర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,18,888
మెజార్టీ : 55,108

26. కరీంనగర్
అభ్యర్థి : గంగుల కమలాకర్
సమీప అభ్యర్థి : బండిసంజయ్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 90,438
మెజార్టీ : 3,169

27. చొప్పదండి (ఎస్సీ)
అభ్యర్థి : మేడిపల్లి సత్యం
సమీప అభ్యర్థి : సుంకెరవిశంకర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 90,395
మెజార్టీ : 37,439

28. వేములవాడ
అభ్యర్థి : ఆదిశ్రీనివాస్
సమీప అభ్యర్థి : లక్ష్మీనర్సింహారావు
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 71,451
మెజార్టీ : 14,581

29. సిరిసిల్లా
అభ్యర్థి : కేటీఆర్
సమీప అభ్యర్థి : కేకే మహేందర్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 89,244
మెజార్టీ : 29,687

30. మానకొండూరు
అభ్యర్థి : కే.సత్యనారాయణ
సమీప అభ్యర్థి : రసమయిబాలకిషన్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 96,773
మెజార్టీ : 32,365

31. హుజురాబాద్
అభ్యర్థి : పాడికౌశిక్‌రెడ్డి
సమీప అభ్యర్థి : ఈటెల రాజేందర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 80,333
మెజార్టీ : 16,873

32. హుస్నాబాద్
అభ్యర్థి : పొన్నంప్రభాకర్
సమీప అభ్యర్థి : ఒడితెల సతీష్‌బాబు
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,00,955
మెజార్టీ : 19,344

33. సిద్దిపేట
అభ్యర్థి : టి.హరీశ్‌రావు
సమీప అభ్యర్థి : పూజల హరికృష్ణ
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,04,109
మెజార్టీ : 81,620

34. మెదక్
అభ్యర్థి : మైనంపల్లి రోహిత్‌రావు
సమీప అభ్యర్థి : పద్మాదేవేందర్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 87,126
మెజార్టీ : 10,157

35. నారాయణఖేడ్
అభ్యర్థి : పట్లోళ్ల సంజీవరెడ్డి
సమీప అభ్యర్థి : మహారెడ్డి భూపాల్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 90,281
మెజార్టీ : 5,766

36. అంధోల్ (ఎస్సీ)
అభ్యర్థి : దామోదర రాజనర్సింహ
సమీప అభ్యర్థి : చంటి క్రాంతి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,14,147
మెజార్టీ : 28,193

37. నర్సాపూర్
అభ్యర్థి : వి.సునీతారెడ్డి
సమీప అభ్యర్థి : ఆవుల రాజిరెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 88,410
మెజార్టీ : 8,855

38. జహీరాబాద్ ఎస్సీ
అభ్యర్థి : కె.మాణిక్యరావు
సమీప అభ్యర్థి : ఏ.చంద్రశేఖర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 96,913
మెజార్టీ : 13,310

39. సంగారెడ్డి
అభ్యర్థి : చింత ప్రభాకర్
సమీప అభ్యర్థి : జయప్రకాశ్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 82,614
మెజార్టీ : 9,297

40. పటాన్‌చెరు
అభ్యర్థి : గూడెం మహిపాల్‌రెడ్డి
సమీప అభ్యర్థి : కాటా శ్రీనివాస్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,05,387
మెజార్టీ : 7,091

41. దుబ్బాక
అభ్యర్థి : కొత్త ప్రభాకర్‌రెడ్డి
సమీప అభ్యర్థి : రఘునందన్‌రావు
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 97,451
మెజార్టీ : 53,707

42. గజ్వేల్
అభ్యర్థి : కేసీఆర్
సమీప అభ్యర్థి : ఈటెల రాజేందర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,11,244
మెజార్టీ : 45,283

43. మేడ్చెల్
అభ్యర్థి : మల్లారెడ్డి
సమీప అభ్యర్థి : వజ్రేష్ యాదవ్
పోలైన ఓట్లు : 6,37,838
వచ్చిన ఓట్లు : 1,86,017
మెజార్టీ : 33,419

44. మల్కాజిగిరి
అభ్యర్థి : మర్రి రాజశేఖరరెడ్డి
సమీప అభ్యర్థి : మైనంపల్లి హనుమంతురావు
పోలైన ఓట్లు : 4,88,807
వచ్చిన ఓట్లు : 1,25,049
మెజార్టీ : 49,530

45. కుత్బుల్లాపూర్
అభ్యర్థి : కేపీ వివేకానందా
సమీప అభ్యర్థి : కూన శ్రీశైలం గౌడ్
పోలైన ఓట్లు : 6,99,042
వచ్చిన ఓట్లు : 1,87,999
మెజార్టీ : 85,576

46. కూకట్‌పల్లి
అభ్యర్థి : మాధవరం కృష్ణారావు
సమీప అభ్యర్థి : బండి రమేష్
పోలైన ఓట్లు : 4,64,807
వచ్చిన ఓట్లు : 1,35,635
మెజార్టీ : 70,387

47. ఉప్పల్
అభ్యర్థి : బండారి లక్ష్మారెడ్డి
సమీప అభ్యర్థి : ఎం.పరమేశ్వర్‌రెడ్డి
పోలైన ఓట్లు : 5,29,396
వచ్చిన ఓట్లు :
మెజార్టీ : 49,030

48. ఇబ్రహీంపట్నం
అభ్యర్థి : మల్‌రెడ్డి రంగారెడ్డి
సమీప అభ్యర్థి : మంచిరెడ్డి కిషన్‌రెడ్డి
పోలైన ఓట్లు : 2,45,459
వచ్చిన ఓట్లు : 1,25,819
మెజార్టీ : 40,145

49. ఎల్‌బీ నగర్
అభ్యర్థి : డి.సుధీర్‌రెడ్డి
సమీప అభ్యర్థి : సామ రంగారెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,11,380
మెజార్టీ : 22,305

50. మహేశ్వరం
అభ్యర్థి : సబితా ఇంద్రారెడ్డి
సమీప అభ్యర్థి : శ్రీరాములు
పోలైన ఓట్లు : 3,02,762
వచ్చిన ఓట్లు : 99,391
మెజార్టీ : 26,158

51. రాజేంద్రనగర్
అభ్యర్థి : ప్రకాశ్‌గౌడ్
సమీప అభ్యర్థి : తోకల శ్రీనివాస్‌రెడ్డి
పోలైన ఓట్లు : 3,24,917
వచ్చిన ఓట్లు : 1,21,283
మెజార్టీ : 32,305

52. శేరిలింగంపల్లి
అభ్యర్థి : అరెకపూడి గాంధీ
సమీప అభ్యర్థి : జగదీశ్వర్‌గౌడ్
పోలైన ఓట్లు : 3,57,074
వచ్చిన ఓట్లు : 1,56,577
మెజార్టీ : 46,647

53. చేవెళ్ల (ఎస్సీ)
అభ్యర్థి : కాలే యాదయ్య
సమీప అభ్యర్థి : భీం భారత్
పోలైన ఓట్లు : 1,94,343
వచ్చిన ఓట్లు : 75,483
మెజార్టీ : 502

54. పరిగి
అభ్యర్థి : రామ్మోహన్‌రెడ్డి
సమీప అభ్యర్థి : మహేశ్‌రెడ్డి
పోలైన ఓట్లు : 2,01,468
వచ్చిన ఓట్లు : 98,536
మెజార్టీ : 24,022

55. వికారాబాద్ (ఎస్సీ)
అభ్యర్థి : ప్రసాద్‌కుమార్
సమీప అభ్యర్థి : మెతుకు ఆనంద్
పోలైన ఓట్లు : 1,74,296
వచ్చిన ఓట్లు : 86,478
మెజార్టీ : 12,672

56. తాండూర్
అభ్యర్థి : మనోహర్‌రెడ్డి
సమీప అభ్యర్థి : పైలెట్ రోహిత్‌రెడ్డి
పోలైన ఓట్లు : 1,73,754
వచ్చిన ఓట్లు : 84,662
మెజార్టీ : 6,543

57. ముషీరాబాద్
అభ్యర్థి : ముఠాగోపాల్
సమీప అభ్యర్థి : అంజన్‌కుమార్ యాదవ్
పోలైన ఓట్లు : 1,53,252
వచ్చిన ఓట్లు : 75,207
మెజార్టీ : 37,797

58. మలక్‌పేట్
అభ్యర్థి : అహ్మద్ మీన్ అబ్దుల్ బలాలా
సమీప అభ్యర్థి :
పోలైన ఓట్లు : 6,37,838
వచ్చిన ఓట్లు : 1,86,017
మెజార్టీ : 33,419

59. అంబర్‌పేట్
అభ్యర్థి : కాలేరు వెంకటేశ్
సమీప అభ్యర్థి : కృష్ణయాదవ్
పోలైన ఓట్లు : 1,45,171
వచ్చిన ఓట్లు : 74,416
మెజార్టీ : 24,537

60. ఖైరతాబాద్
అభ్యర్థి : దానం నాగేందర్
సమీప అభ్యర్థి : విజయారెడ్డి
పోలైన ఓట్లు : 1,53,730
వచ్చిన ఓట్లు : 67,368
మెజార్టీ : 22,104

61.జూబ్లీహిల్స్
అభ్యర్థి : మాగంటి గోపినాథ్
సమీప అభ్యర్థి : మహమ్మద్ అజహరుద్దీన్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 80328
మెజార్టీ : 17,300

62.సనత్‌నగర్
అభ్యర్థి : తలసాని శ్రీనివాస్‌యాదవ్
సమీప అభ్యర్థి : మర్రి శశిధర్‌రెడ్డి
పోలైన ఓట్లు : 1,28,263
వచ్చిన ఓట్లు : 72,557
మెజార్టీ : 41,827

63. నాంపల్లి
అభ్యర్థి : మహ్మద్ మజిద్ హుస్సేన్
సమీప అభ్యర్థి :
పోలైన ఓట్లు : 4,88,807
వచ్చిన ఓట్లు : 1,25,049
మెజార్టీ : 49,530

64. కార్వాన్
అభ్యర్థి : కేసర్ మొహిద్దిన్
సమీప అభ్యర్థి : అమర్‌సింగ్
పోలైన ఓట్లు : 1,75,865
వచ్చిన ఓట్లు : 83,388
మెజార్టీ : 83,388

65. గోషామాల్
అభ్యర్థి : రాజాసింగ్
సమీప అభ్యర్థి :
పోలైన ఓట్లు : 5,29,396
వచ్చిన ఓట్లు :
మెజార్టీ : 49,030

66. చార్మినార్
అభ్యర్థి : మిర్ జుల్ఫికర్ అలీ
సమీప అభ్యర్థి : మేఘరాణి అగర్వాల్
పోలైన ఓట్లు : 226117
వచ్చిన ఓట్లు : 89451
మెజార్టీ : 67025

67. చంద్రాయన్‌గుట్ట
అభ్యర్థి : అక్బరుద్దీన్ ఓవైసీ
సమీప అభ్యర్థి : సీతారామ్‌రెడ్డి
పోలైన ఓట్లు : 1,53,771
వచ్చిన ఓట్లు : 99776
మెజార్టీ : 81663

68. యాకుత్‌పుర
అభ్యర్థి : జాఫర్ హుస్సేన్
సమీప అభ్యర్థి :
పోలైన ఓట్లు : 316666
వచ్చిన ఓట్లు : 36174
మెజార్టీ : 2130

69. బహదూర్‌పుర
అభ్యర్థి : మహ్మద్ ముబీన్
సమీప అభ్యర్థి : ఇనాయత్ అలీ
పోలైన ఓట్లు : 1,42,446
వచ్చిన ఓట్లు : 89,451
మెజార్టీ : 67,025

70. సికింద్రాబాద్
అభ్యర్థి : పద్మారావు
సమీప అభ్యర్థి :
పోలైన ఓట్లు : 2,62,517
వచ్చిన ఓట్లు : 78,223
మెజార్టీ : 45,240

71 సికింద్రాబాద్ కంటోన్మెంట్ (ఎస్సీ)
అభ్యర్థి : లాస్య నందిత
సమీప అభ్యర్థి :
పోలైన ఓట్లు : 1,24,064
వచ్చిన ఓట్లు : 58 911
మెజార్టీ : 17,164

72. కొడంగల్
అభ్యర్థి : రేవంత్‌రెడ్డి
సమీప అభ్యర్థి : నరేందర్‌రెడ్డి
పోలైన ఓట్లు : 1,93,940
వచ్చిన ఓట్లు : 1,07,429
మెజార్టీ : 32,532

73. నారాయణపేట్
అభ్యర్థి : పర్ణికారెడ్డి
సమీప అభ్యర్థి : రాజేందర్ రెడ్డి
పోలైన ఓట్లు : 1,81,708
వచ్చిన ఓట్లు : 84,005
మెజార్టీ : 7,950

74. మహబూబ్‌నగర్
అభ్యర్థి : శ్రీనివాస్ రెడ్డి
సమీప అభ్యర్థి : లక్ష్మారెడ్డి
పోలైన ఓట్లు : 178,069
వచ్చిన ఓట్లు : 87,227
మెజార్టీ : 18,738

75. జడ్చర్ల
అభ్యర్థి : అనిరుధ్‌రెడ్డి
సమీప అభ్యర్థి : లక్ష్మారెడ్డి
పోలైన ఓట్లు : 1,79,652
వచ్చిన ఓట్లు : 89,826
మెజార్టీ : 18,000

76. దేవరకద్ర
అభ్యర్థి : మధుసుధన్‌రెడ్డి
సమీప అభ్యర్థి : వెంకటేశ్వర్‌రెడ్డి
పోలైన ఓట్లు : 194,543
వచ్చిన ఓట్లు : 97,271
మెజార్టీ : 500

77. మక్తల్ (కాంగ్రెస్)
అభ్యర్థి : శ్రీహరి
సమీప అభ్యర్థి : చిట్టెం రామ్మోహన్‌రెడ్డి
పోలైన ఓట్లు : 178,069
వచ్చిన ఓట్లు : 74,914
మెజార్టీ : 17,525

78. వనపర్తి
అభ్యర్థి : మేఘారెడ్డి
సమీప అభ్యర్థి : నిరంజన్‌రెడ్డి
పోలైన ఓట్లు : 2,10,739
వచ్చిన ఓట్లు : 1,05,459
మెజార్టీ : 24,200

79. గద్వాల్
అభ్యర్థి : కృష్ణమోహన్‌రెడ్డి
సమీప అభ్యర్థి : సరిత
పోలైన ఓట్లు : 2,13,283
వచ్చిన ఓట్లు : 93,720
మెజార్టీ : 7,631

80. అలంపూర్ (ఎస్సీ)
అభ్యర్థి : విజేయుడు
సమీప అభ్యర్థి : సంపత్ కుమార్
పోలైన ఓట్లు : 1,96,307
వచ్చిన ఓట్లు : 1,06,660
మెజార్టీ : 27,173

81. నాగర్‌కర్నూల్
అభ్యర్థి : రాజేష్ రెడ్డి
సమీప అభ్యర్థి : మర్రి జనార్దన్‌రెడ్డి
పోలైన ఓట్లు : 1,83,098
వచ్చిన ఓట్లు : 86,479
మెజార్టీ : 5431

82. అచ్చంపేట్ (ఎస్సీ)
అభ్యర్థి : వంశీకృష్ణ
సమీప అభ్యర్థి : బాలరాజ్
పోలైన ఓట్లు : 1,93,765
వచ్చిన ఓట్లు : 1,15,337
మెజార్టీ : 49,676

83. కల్వకుర్తి
అభ్యర్థి : కసిరెడ్డి నారాయణరెడ్డి
సమీప అభ్యర్థి : తల్లోజు ఆచారి
పోలైన ఓట్లు : 2,01,285
వచ్చిన ఓట్లు : 75,508
మెజార్టీ : 5,089

84. షాద్‌నగర్
అభ్యర్థి : వీర్లపల్లి శంకర్
సమీప అభ్యర్థి : అంజయ్యయాదవ్
పోలైన ఓట్లు : 1,94,017
వచ్చిన ఓట్లు : 76,947
మెజార్టీ : 6,562

85. కొల్లాపూర్ (కాంగ్రెస్)

అభ్యర్థి : జూపల్లి కృష్ణారెడ్డి
సమీప అభ్యర్థి: హర్షవర్ధన్ రెడ్డి
పోలైన ఓట్లు : 1,90,669
వచ్చిన ఓట్లు : 91,853
మెజార్టీ : 28,981

86. దేవరకొండ (ఎస్టీ)(కాంగ్రెస్)

అభ్యర్థి : బాలునాయక్
సమీప అభ్యర్థి: రవీంద్రకుమార్
పోలైన ఓట్లు : 213881
వచ్చిన ఓట్లు : 111344
మెజార్టీ : 30021

87. నాగార్జునసాగర్ (కాంగ్రెస్)

అభ్యర్థి : జయవీర్‌రెడ్డి
సమీప అభ్యర్థి: నోముల భగత్
పోలైన ఓట్లు : 202,210
వచ్చిన ఓట్లు :1,19,831
మెజార్టీ : 45849

88. మిర్యాలగూడ(కాంగ్రెస్)

అభ్యర్థి : బత్తుల లక్ష్మారెడ్డి
సమీప అభ్యర్థి: నల్లమోతు భాస్కరరావు
పోలైన ఓట్లు : 1,91,235
వచ్చిన ఓట్లు : 1.11963
మెజార్టీ : 48684

89. హుజూర్‌నగర్ (కాంగ్రెస్)

అభ్యర్థి : ఉత్తమ్‌కుమార్‌రెడ్డి
సమీప అభ్యర్థి: శానంపూడి సైదిరెడ్డి
పోలైన ఓట్లు : 213702
వచ్చిన ఓట్లు : 116707
మెజార్టీ : 44888

90. కోదాడ (కాంగ్రెస్)

అభ్యర్థి : ఉత్తమ్ పద్మావతి
సమీప అభ్యర్థి: బొల్లం మల్లయ్యయాదవ్
పోలైన ఓట్లు : 206377
వచ్చిన ఓట్లు : 125783
మెజార్టీ : 58679

91.సూర్యాపేట్ (బీఆర్ఎస్)

అభ్యర్థి : జగదీశ్‌రెడ్డి
సమీప అభ్యర్థి: దామోదర్‌రెడ్డి
పోలైన ఓట్లు : 230564
వచ్చిన ఓట్లు :75136
మెజార్టీ :4605

92. నల్లగొండ (కాంగ్రెస్)

అభ్యర్థి : కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
సమీప అభ్యర్థి: కంచర్ల భూపాల్‌రెడ్డి
పోలైన ఓట్లు :204137
వచ్చిన ఓట్లు : 107405
మెజార్టీ :54332

93. మునుగోడు (కాంగ్రెస్)


అభ్యర్థి :కె. రాజగోపాల్‌రెడ్డి
సమీప అభ్యర్థి:కె. ప్రభాకర్‌రెడ్డి
పోలైన ఓట్లు : 231197
వచ్చిన ఓట్లు : 118781
మెజార్టీ : 40138

94. భువనగిరి (కాంగ్రెస్)

అభ్యర్థి : కంభం అనిల్‌కుమార్‌రెడ్డి
సమీప అభ్యర్థి: పైళ్ల శేఖర్‌రెడ్డి
పోలైన ఓట్లు :196077
వచ్చిన ఓట్లు : 102744
మెజార్టీ : 26,202

95.నకిరేకల్ (కాంగ్రెస్)

అభ్యర్థి :వేములవీరేశం
సమీప అభ్యర్థి:చిరుమర్తి లింగయ్య
పోలైన ఓట్లు : 201747
వచ్చిన ఓట్లు :1,32,185
మెజార్టీ : 67,849

96. తుంగతుర్తి (ఎస్సీ)(కాంగ్రెస్)

అభ్యర్థి : మందుల సామేల్
సమీప అభ్యర్థి: గాదరి కిశోర్‌కుమార్
పోలైన ఓట్లు : 225237
వచ్చిన ఓట్లు : 129535
మెజార్టీ : 50194

97. ఆలేర్ (కాంగ్రెస్)

అభ్యర్థి :బీర్ల అయిలయ్య
సమీప అభ్యర్థి: గొంగిడిసునీత
పోలైన ఓట్లు : 212102
వచ్చిన ఓట్లు : 122140
మెజార్టీ : 49636

98. జనగాం

అభ్యర్థి : రాజేశ్వర్‌రెడ్డి
సమీప అభ్యర్థి : ప్రతాప్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 98,975
మెజార్టీ : 15,783

99. ఘన్‌పూర్ స్టేషన్ (ఎస్సీ)

అభ్యర్థి : కడియం శ్రీహరి
సమీప అభ్యర్థి : ఇందిర
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,01,696
మెజార్టీ : 7779

100. పాలకుర్తి

అభ్యర్థి : యశస్వినీరెడ్డి
సమీప అభ్యర్థి : దయాకర్‌రావు
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,24,234
మెజార్టీ : 47,149

101 డోర్నకల్ (ఎస్టీ)

అభ్యర్థి : రామచంద్రునాయక్
సమీప అభ్యర్థి : రెడ్యానాయక్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,15,587
మెజార్టీ : 53,131

102. మహబూబాబాద్ (ఎస్టీ)

అభ్యర్థి : మురళీనాయక్
సమీప అభ్యర్థి : శంకర్‌నాయక్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,16,644
మెజార్టీ : 50,172

103. నర్సంపేట్

అభ్యర్థి : మాధవరెడ్డి
సమీప అభ్యర్థి : సుదర్శన్‌రెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,04,185
మెజార్టీ : 1,4185

104. పర్కాల

అభ్యర్థి : ప్రకాశ్‌రెడ్డి
సమీప అభ్యర్థి : ధర్మారెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 72,573
మెజార్టీ : 7,941

105. వరంగల్ పశ్చిమ

అభ్యర్థి : కొండా సురేఖ
సమీప అభ్యర్థి : ప్రదీప్‌కుమార్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 66,725
మెజార్టీ : 15,040

106. వరంగల్ తూర్పు

అభ్యర్థి : రాజేందర్‌రెడ్డి
సమీప అభ్యర్థి : వినయ్‌భాస్కర్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 72,648
మెజార్టీ :15,337

107. వర్ధన్నపేట్ (ఎస్సీ)

అభ్యర్థి : నాగరాజు
సమీప అభ్యర్థి : అరూరి రమేశ్
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,06,696
మెజార్టీ : 19458

108. భూపాలపల్లి

అభ్యర్థి : సత్యనారాయణరావు
సమీప అభ్యర్థి : వెంకటరమణారెడ్డి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,23,116
మెజార్టీ : 52,699

109.ములుగు (ఎస్టీ)

అభ్యర్థి : సీతక్క
సమీప అభ్యర్థి : నాగజ్యోతి
పోలైన ఓట్లు :
వచ్చిన ఓట్లు : 1,02,267
మెజార్టీ : 33,700

110. పినపాక (ఎస్టీ)

అభ్యర్థి : వెంకటేశ్వర్లు
సమీప అభ్యర్థి : కాంతారావు
పోలైన ఓట్లు : 158978
వచ్చిన ఓట్లు : 90510
మెజార్టీ : 34506

111. ఇల్లందు (ఎస్టీ)

అభ్యర్థి : కోరం కనకయ్య
సమీప అభ్యర్థి : బానోత్ హరిప్రియ
పోలైన ఓట్లు : 1,74,904
వచ్చిన ఓట్లు : 1,06,734
మెజార్టీ : 55,718

112. ఖమ్మం

అభ్యర్థి : టీ.నాగేశ్వరరావు
సమీప అభ్యర్థి : అజయ్‌కుమార్
పోలైన ఓట్లు : 23,6224
వచ్చిన ఓట్లు : 1,36,061
మెజార్టీ : 49,381

113. పాలేరు

అభ్యర్థి : పి. శ్రీనివాసరెడ్డి
సమీప అభ్యర్థి : ఉపేందర్ రెడ్డి
పోలైన ఓట్లు : 2,15,969
వచ్చిన ఓట్లు : 12,7820
మెజార్టీ : 56,650

114. మధిర (ఎస్సీ)


అభ్యర్థి : భట్టి విక్రమార్క
సమీప అభ్యర్థి : లింగాల కమల్‌రాజ్
పోలైన ఓట్లు : 1,96,419
వచ్చిన ఓట్లు : 1,08,970
మెజార్టీ : 35,452

115. వైరా (ఎస్టీ)

అభ్యర్థి : రాందాస్ నాయక్
సమీప అభ్యర్థి : మదన్‌లాల్
పోలైన ఓట్లు : 1,69,457
వచ్చిన ఓట్లు : 93,913
మెజార్టీ : 33,050

116.సత్తుపల్లి (ఎస్సీ)

అభ్యర్థి : మట్టా రాగమయి
సమీప అభ్యర్థి : వెంకటవీరయ్య
పోలైన ఓట్లు : 2,12,605
వచ్చిన ఓట్లు : 1,09,449
మెజార్టీ : 18,475


117. కొత్తగూడెం

అభ్యర్థి : సాంబశివరావు
సమీప అభ్యర్థి : జలగం వెంకట్రావ్
పోలైన ఓట్లు : 18,6347
వచ్చిన ఓట్లు : 79,155
మెజార్టీ : 26,184

118. అశ్వరావ్‌పేట (ఎస్టీ)

అభ్యర్థి : ఆదినారాయణ
సమీప అభ్యర్థి : మెచ్చా నాగేశ్వరరావు
పోలైన ఓట్లు : 1,35,497
వచ్చిన ఓట్లు : 74,420
మెజార్టీ : 28,457

119. భద్రాచలం (ఎస్టీ)

అభ్యర్థి : తెల్లం వెంకట్రావు
సమీప అభ్యర్థి : వీరయ్య
పోలైన ఓట్లు : 1,17,447
వచ్చిన ఓట్లు : 52,912
మెజార్టీ : 5,755



బీఆర్ఎస్‌కు నిరుద్యోగుల వాత

ఎన్నికల్లో హామీ ఇచ్చినా అమలు కాని 'భృతి'

- ఉద్యోగాల భర్తీని పట్టించుకోని ప్రభుత్వం
- టీఎస్‌పీఎస్సీ తీరుపై అసంతృప్తి
- ప్రశ్నాపత్రాల లీకేజీతో ఇబ్బందులు
- కాంగ్రెస్‌వైపు మొగ్గిన యువత

నవతెలంగాణ బ్యూరో- హైదరాబాద్

'ఒక్కొక్కరికీ నెలకు రూ.3,016 చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తాం.'అంటూ 2018 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారు. ఆ పార్టీ మ్యానిఫెస్టోలోనూ ప్రకటించారు. ఎన్నికల్లో మామీ ఇచ్చినా ఐదేండ్లలోనూ నిరుద్యోగ భృతిని బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేయలేదు. దీంతో నిరుద్యోగుల్లో ఈ ప్రభుత్వం పట్ల తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. అయితే ఈ ఎన్నికల సందర్భంగానైనా నిరుద్యోగుల కోసం బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలో ఏదో ఒక హామీ ఇస్తారని ఆశించారు. కానీ అందులోనూ వారి ఊసే ఎత్తలేదు. నిరుద్యోగులు, ఉద్యోగాల భర్తీ వంటి అంశాలనే ప్రస్తావించలేదు. దీంతో బీఆర్ఎస్ తీరు పట్ల నిరుద్యోగులు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మోసం చేసిందన్న అభిప్రాయానికి వచ్చారు. అదును కోసం ఎదురుచూసిన నిరుద్యోగులు ఈ ఎన్నికల్లో ప్రతీకారం తీర్చుకున్నారు. కాంగ్రెస్‌కు అండగా నిలిచి బీఆర్ఎస్‌ను ఓడించడంలో కీలకపాత్ర పోషించారు. కాంగ్రెస్ గెలిచిన అన్ని నియోజకవర్గాల్లోనూ ఇది స్పష్టంగా కనిపించింది. బీఆర్ఎస్‌ను ఓడించాలంటూ ఓయూ జేఏసీ నేతలు, యువజన సంఘాలు గ్రామగ్రామాన తిరిగి


(ఫైల్)

ప్రచారం చేశాయి. జాగో తెలంగాణ పేరుతో నిరుద్యోగ చైతన్య బస్సుయాత్రను రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించారు. బీఆర్ఎస్ ఇచ్చే డబ్బు, మద్యానికి ఓటు వేస్తే తమ జీవితాలు ఆగమవుతున్నాయని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. ఇది ప్రజలను ఆలోచింపచేసింది. అందుకే అటు నిరుద్యోగులు, ఇటు ఉద్యోగులు, సంక్షేమ పథకాలు అందుకున్న ప్రజలు సైతం బీఆర్ఎస్‌కు వ్యతిరేకంగా కాంగ్రెస్‌కు ఓటేశారు. అందుకే అధికార పార్టీ ఓటమిని చవిచూసింది.

కొలువులు రాక మానసిక వేదన

నీళ్లు, నిధులు, నియామకాలు అన్న నినాదం పేరుతో తెలంగాణ ఉద్యమం సాగింది. ప్రత్యేక రాష్ట్రం వస్తే అందరికీ ఉద్యోగాలు వస్తాయని యువకులు ఆ ఉద్యమంలో పెద్దఎత్తున పాల్గొన్నారు. ఎంతో మంది ఆత్మబలిదానాలు చేశారు. తెలంగాణ వచ్చినా బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగుల ఆకాంక్షలు నెరవేరలేదు. ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన అన్యాయమే తెలంగాణలోనూ జరిగిందన్న అభిప్రాయానికి నిరుద్యోగులొచ్చారు. ఇంకోవైపు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) వ్యవహరించిన తీరు నిరుద్యోగుల్లో ఆగ్రహానికి కారణంగా ఉన్నది. ప్రశ్నాపత్రాల లీకేజీ, రాతపరీక్షలు రద్దు కావడం, వాయిదా పడడం వంటి కారణాలతో నిరుద్యోగులు తీవ్ర అసంతృప్తికి గురయ్యారు. ప్రశ్నాపత్రం లీకేజీ కారణంగా మొదటిసారి, హైకోర్టు ఆదేశాలతో రెండోసారి గ్రూప్-1 ప్రిలిమ్స్ రాతపరీక్షలు వాయిదా పడ్డాయి. గ్రూప్-2, గ్రూప్-3 పరీక్షలను కూడా టీఎస్‌పీఎస్సీ, ఎన్నికల కారణంగా డీఎస్సీ రాతపరీక్షలను విద్యాశాఖ వాయిదా వేశాయి. దీంతో జీవితాలు నాశనమయ్యాయన్న అభిప్రాయానికి నిరుద్యోగులు బలంగా వచ్చారు. ఒకవైపు విలువైన సమయం, ఇంకోవైపు డబ్బు వృధా అయ్యాయన్న మానసిక ఆవేదనకు వచ్చారు. ఎన్నికల్లో నిరుద్యోగుల అంశం కీలకంగా పనిచేసింది. అధికారంలోకి వస్తే టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేస్తామంటూ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. ఇప్పటి వరకు 1.60 లక్షల ఉద్యోగాలను భర్తీ చేశామని ప్రకటించారు. ఇంకోవైపు పరీక్షలు వాయిదా పడడంతో మనస్థాపానికి గురైన ప్రవళిక ఆత్మహత్య సంచలనమైంది. ప్రేమకారణంతోనే ఆత్మహత్యకు పాల్పడిందనీ, గ్రూప్స్ పరీక్షలకు దరఖాస్తు చేయలేదంటూ మంత్రి కేటీఆర్ ప్రకటించి అభాసుపాలయ్యారు. ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేర్చడంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలమైంది. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించింది. నిరుద్యోగుల ఆకాంక్షలను నెరవేరుస్తామని హామీ ఇచ్చింది. అందుకే నిరుద్యోగులు ఎక్కువ మంది కాంగ్రెస్ వైపు మొగ్గుచూపారు. ఈ ఎన్నికల్లో ఆ పార్టీ గెలుపులో కీలక భూమిక పోషించారు.

ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు 44,646 ఓట్లు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికల్లో సిర్పూర్ కాగజ్‌నగర్ నియోజక వర్గం నుంచి పోటీచేసిన బీఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌కు విషయం తెలిసిందే.ఆయనకు 44,646 ఓట్లు వచ్చాయి. రాష్ట్రంలో బీఎస్‌పీ అభ్యర్థులకు మొత్తం 3,21,048(1.37 శాతం) ఓట్లు రావటం విశేషం. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు తన ప్రచారానికి ఎన్ని ఆటంకాలు సృష్టించినా..బహుజన వాదాన్ని ప్రజల్లోకి తీసుకుపోవటం వల్లనే ఆ మాత్రం ఓట్లు వచ్చాయని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు.మరో పక్క డబ్బు, మద్యంతోపాటు ప్రభుత్వ యంత్రాంగం ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ కదలికలపై కేంద్రీకరించి స్వేచ్ఛగా ప్రజలను కలవకుండా చేశారని వారు ఆరోపిస్తున్నారు.

8 స్థానాల్లో బీజేపీ గెలుపు

- 68 నియోజకవర్గాల్లో డిపాజిట్ గల్లంతు
- ప్రభావం చూపని జనసేన..ఆదరించని సెటిలర్లు
- కూకట్‌పల్లిలో మినహా మిగతా చోట్ల 4వేల లోపే
- అన్నిచోట్లా డిపాజిట్ గల్లంతు
- గెలుస్తారనుకున్నోళ్ల ఓటమి..అంచనా లేనోళ్ల గెలుపు
- కామారెడ్డిలో వెంకటరమణారెడ్డి గెలుపు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఎనిమిది స్థానాల్లో గెలుపొందింది. రాష్ట్రంలో 20కిపైగా సీట్లు వస్తాయనీ, తద్వారా కింగ్‌మేకర్ పాత్ర పోషించాలనే ఆశ ఆదిలోనే ఆవిరైంది. ఈ ఎన్నికల్లో ఆ పార్టీ ఊహించిందేమీ జరగలేదు. బెంగాల్‌లో మమతాబెనర్జీపై సువేందు సర్కారును ప్రయోగించినట్టే ఇక్కడ సీఎం కేసీఆర్‌పై ఈటలను బీజేపీ ఎక్కుపెట్టింది. కానీ, అది బూమరాంగ్ అయింది. సీఎం కేసీఆర్ చేతిలో 45031 ఓట్ల భారీ తేడాతో ఈటల ఓటమి చవిచూశారు. తన సొంత నియోజకవర్గమైన హుజురాబాద్‌లో తగిన ప్రచారం చేసుకోకపోవడంతో ఆయన అక్కడా 16 వేల పైచిలుకు ఓట్లతో పరాజయం పాలయ్యారు. కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి సొంత నియోజకవర్గంలో ఆ పార్టీ అభ్యర్థి కృష్ణయాదవ్ ఓడిపోయారు. ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ కరీంనగర్‌లో గట్టెక్కలేకపోయారు. బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, ఎంపీ డాక్టర్ కె.లక్ష్మణ్ అధిష్టానం వద్ద పట్టుబట్టిమరీ తన అనుచరుడు పూసరాజుకు ముషీరాబాద్ సీటును ఇప్పించుకున్నాడు. కానీ, గెలిపించుకోలేకపోయాడు. అధిష్టానం విజయం సాధిస్తారని భావించిన నేతలంతా ఓడిపోయారు. ఊహించని నేతలు గెలిచారు. కామారెడ్డిలో సీఎం కేసీఆర్‌ను, టీపీసీసీ అధ్యక్షులు ఎ.రేవంత్‌రెడ్డిలను వెనక్కి తోచి బీజేపీ అభ్యర్థి కె.వెంకటరమణారెడ్డి సంచలన విజయం సాధించారు. బీజేపీ గెలిచిన ఎనిమిది స్థానాల్లో ఒక్క ఆదిలాబాద్ జిల్లాలోనే నాలుగున్నాయి. ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాలపై ఫోకస్ పెట్టి రెండేండ్లుగా ఆ పార్టీ పనిచేసినప్పటికీ ఆ స్థానాల్లో ఒక్కటి కూడా గెలవలేదు. ఎస్సీ వర్గీకరణను చూపెట్టి మందకృష్ణ మాదిగతో విశ్వరూపసభ పెట్టించి దళితుల ఓట్లు పొందాలనే ఆశ నెరవేరలేదు. ఎస్సీ, ఎస్టీ నియోజకవర్గాల్లో కమలం పార్టీ ఒక్క స్థానాన్ని కూడా గెలుచుకోలేకపోయింది. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు తామే ప్రత్యామ్నాయం అని ప్రచారం చేసిన ఆ పార్టీని తెలంగాణ ప్రజలు నమ్మలేదు. బీసీని సీఎం చేస్తామన్న మాటల్ని విశ్వసించలేదు. మొత్తం 68 స్థానాల్లో ఆ పార్టీ డిపాజిట్లను కోల్పోయింది. అమిత్‌షా 11 నియోజకవర్గాల్లో ప్రచారం చేయగా ఎక్కడ కూడా గెలవలేదు. మోడీ ప్రచారం చేసిన నియోజకవర్గాల్లో రెండు చోట్లనే (కామారెడ్డి, నిర్మల్)లో విజయం సాధించింది. యోగి ఆదిత్యనాథ్ 8 నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించారు. అందులో సిర్పూర్, గోషామహల్ స్థానాల్లోనే గెలిచింది. నడ్డా ప్రచారం చేసిన నియోజకవర్గాల్లో చాలా చోట్ల ఆ పార్టీకి డిపాజిట్ దక్కలేదు. కేంద్ర మంత్రులు, మహారాష్ట్ర డిప్యూటీ సీఎం, ఇతర రాష్ట్రాల నేతలు ప్రచారం చేసిన చోట ఆ పార్టీకి ఆశించిన ఓట్లు రాలలేదు. రాష్ట్రంలో మొత్తం 111 స్థానాల్లో పోటీ చేసిన బీజేపీ 68 నియోజకవర్గాల్లో డిపాజిట్లను కోల్పోయింది. అయితే, బీజేపీ బలం గత ఎన్నికలతో పోలిస్తే పెరిగింది. 2018 ముందస్తు ఎన్నికల్లో 7.1 శాతం ఓట్లను పొందిన ఆ పార్టీ ప్రస్తుత ఎన్నికల్లో 13.90 శాతం ఓట్ల సాధించి మూడోస్థానంలో నిలిచింది. జనసేనతో పొత్తు పెట్టుకుని ఏపీ సెటిలర్ల ఓట్లు దక్కించుకోవాలనే ఎత్తుగడ పారలేదు. పైగా, జనసేనకు కేటాయించిన సీట్లలో ఎక్కడ కూడా డిపాజిట్ దక్కలేదు. ఒక్క కూకట్‌పల్లి నియోజకవర్గంలోనే ఆ పార్టీ అభ్యర్థి అత్యధికంగా 39711 ఓట్లు సాధించారు. మిగతా ఏడు నియోజకవర్గాల్లో 4080 ఓట్లను మించలేదు.

నోటాకు 1,71,885 ఓట్లు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో నన్ ఆఫ్ ది ఎబో (నోటా) కు 1,71,885 ఓట్లు పోలయ్యాయి. పోటీ చేసిన అభ్యర్థుల్లో తమకు ఎవరు నచ్చని సందర్భంలో నోటాకు ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది. రాష్ట్రంలోని మొత్తం 119 నియోజక వర్గాల్లో అత్యధికంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో 4,079 ఓట్లు నోటాకు పోల్ కాగా, అత్యల్పంగా ఆలేరు నియోజకవర్గంలో 73 ఓట్లు మాత్రమే పోల్ అయినట్టు ఎన్నికల సంఘం తెలిపింది. 500 ఓట్ల లోపు అదిలాబాద్, హుస్నాబాద్‌లలో నోటాకు ఓట్లు పోల్ కాగా శేరిలింగంపల్లి, వర్ధన్నపేట, మేడ్చల్ నోయోజకవర్గాల్లో మూడు వేలకు పైగా ఓట్లు పోలయ్యాయి. రెండు వేలకు పైగా ఉప్పల్, సిర్పూర్, పటాన్‌చెరు, పాలకుర్తి, నిజామాబాద్ రూరల్, అచ్చంపేట, ఆలంపూర్, బెల్లంపల్లి, బోథ్, ధర్మపురి, దుబ్బాక, ఖానాపూర్, కొండంగల్, కూకట్ పల్లి, ఎల్బీనగర్, మహేశ్వరం, మల్కాజిగిరి,మొత్తం 17 స్థానాల్లో నోటాకు రెండు వేలకు పైగా ఓట్లు పోలయ్యాయి.

సాగర్ వద్ద హైడ్రామాకు తెర

నవతెలంగాణ-నాగార్జునసాగర్

నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ డ్యామ్‌పై నాలుగు రోజుల హైడ్రామాకు తెరపడింది. డ్యాంను సీఆర్పీఎఫ్ బలగాలు ఆధీనంలోకి తీసుకున్నాయి. డ్యాంపై ఆంధ్రప్రదేశ్ పోలీసులు అక్రమంగా వేసిన కంచెను, భారీకేడ్లను ఆదివారం ఉదయం తొలగించారు. ప్రాజెక్ట్ పర్యవేక్షణ బాధ్యతలను కృష్ణా బోర్డు, కేంద్ర బలాగాలకు అప్పగించడం, దానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు అంగీకరించిన నేపథ్యంలో డ్యామ్‌ను స్వాధీనం చేసుకున్నాయి. కుడి కాలువకు నీటి విడుదల కూడా బంద్ చేశారు.

వారసులు.. కుటుంబ సభ్యులు..

ఎన్నికల్లో గెలుపోటములు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన ఫలితాలు వెలువడ్డాయి. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టనున్నది. అయితే ఈ ఎన్నికల్లో కొన్ని చోట్ల ఒకే కుటుంబం నుంచి (అన్నా, తమ్ముళ్లు, మామా అల్లుళు.., భార్యా భర్తలు)పలువురు బరిలో నిలవగా కొందరు ఓటమి, మరికొందరిని గెలుపు వరించింది.

కోమటిరెడ్డి బ్రదర్స్..

అసెంబ్లీ ఎన్నికల్లో కోమటిరెడ్డి బ్రదర్స్ ఘన విజయం సాధించారు. నల్గొండ జిల్లాలో కాంగ్రెస్ తరఫున వీరు పోటీ చేశారు.మునుగోడులో రాజగోపాల్ రెడ్డి 21వేల మెజార్టీతో గెలుపొందగా, ఆయన అన్న కోమటిరెడ్డి వెంకటరెడ్డి నల్గొండలో 54వేలకు పైగా మెజార్టీతో భారీ విజయాన్ని అందుకున్నారు.

గడ్డం సోదరులు..

గడ్డం వినోద్, గడ్డం వివేక్ విజయం సాధించారు. వినోద్ బెల్లంపల్లి నియోజక వర్గం నుంచి ఆయన సోదరుడు వివేక్ చెన్నూరు అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ తరపున బరిలో దిగారు. ఇద్దరూ విజయం సాధించటం గమనార్హం.

భార్యాభర్తలు..

ఎన్నికల్లో భార్యభర్తలు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పద్మావతి రెడ్డి భారీ విజయాన్ని అందుకున్నారు. హుజూర్‌నగర్‌నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోదాడ నుంచి పోటీలో నిలిచిన ఆయన భార్య పద్మావతిరెడ్డి ఘన విజయం సాధించారు.

మామా అల్లుళ్లు..

మేడ్చల్ నియోజక వర్గం నుంచి మంత్రి మల్లారెడ్డి, మల్కాజిగిరిలో ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్‌రెడ్డి బీఆర్ఎస్ తరపున పోటీ చేసి గెలుపొందారు.

కేసీఆర్..కేటీఆర్..

తండ్రికొడుకులు సీఎం కేసీఆర్, కేటీఆర్ పోటీలో ఈ సారి కూడా ఉన్నారు. సీఎం కేసీఆర్ గజ్వేల్, కామారెడ్డి నుంచి పోటీ చేయగా కామారెడ్డిలో ఓటమి చవిచూశారు. గజ్వేల్‌లో గెలుపొందారు. కుమారుడు కేటీఆర్ సిరిసిల్లలో బరిలో దిగారు. భారీ మెజారిటీతో గెలుపొందారు.

మైనంపల్లి హనుమంతరావు, ఆయన కుమారుడు మైనంపల్లి రోహిత్ కాంగ్రెస్ తరపున బరిలోకి దిగారు.

మెదక్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసిన రోహిత్ గెలుపొందగా, మల్కాజిగిరి అసెంబ్లీ స్థానం నుంచి పోటీచేసిన మైనంపల్లి హనుమంతరావు ఓటమి పాలయ్యారు.

ఓడిన బంధువులు..

వరంగల్ తూర్పు అసెంబ్లీ స్థానం నుంచి ఎర్రబెల్లి ప్రదీప్‌కుమార్ బీజేపీ తరపున పోటీలో నిలిచారు. ఆయన సోదరుడు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాలకుర్తి నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ తరపున బరిలో నిలిచారు. ఇద్దరూ ఓటమి పాలయ్యారు.

అత్త..అల్లుడు..

మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి బీఆర్ఎస్ తరపున బాల్కొండ అసెంబ్లీ స్థానం నుంచి బరిలో ఉండగా..ఆయన మేనత్త అన్నపూర్ణమ్మ బీజేపీ తరపున బరిలో నిలిచారు. చివరకు వేముల ప్రశాంత్‌రెడ్డి విజయం సాధించారు.